ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ★★★ Telephone : 1343

చందాలు

	మేనేజర్ ద్వారా రు పై	పోస్టుద్వారా రు పై
సంవత్సరానికి	28.00	31 00
ఆరు మాసాలకు	14.00	15 50
మూడు మాసాలకు	7 00	7 90
ఒక మాసానికి	2 40	2 65

సర్క్యులేషన్ మేనేజర్ .
ఆంధ్రజ్యోతి, పో. బా నెం 334. విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

120218

నమ్మకమైన
పాతదంపుడుబియ్యం
పాతమరబియ్యంనకు
ఫోన్ నెం 704
శ్రీవిజయరైస్ కంపెనీ గవర్నరుపేట విజయవాడ-2

సంపుటి 3 : : సంచిక 136 || విజయవాడ, నవంబర్ 17, 1962 శనివారం || 6 పేజీలు :: 7 నయాపైసలు

బ్రిటన్ నుంచి ఇండియాకు మరింతగా ఆయుధాలు

ఢిల్లీతో సంప్రతింపులు జరుపుతున్నట్టు కామన్సు సభలో మంత్రి శ్రీ శాండిస్ వెల్లడి

చైనా దురాక్రమణపై నెహ్రూ, అయూబ్‌లతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్టు మాక్మిలన్ ప్రకటన

లండన్, నవంబర్ 16—

ఇండియాకు అదనపు ఆయుధాల సరఫరా విషయమై బ్రిటన్ ఢిల్లీప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నదని కామన్వెల్త్ వ్యవహారాలమంత్రి శ్రీ డంకన్ శాండిస్ నిన్న కామన్స్‌సభలో తెలియజేశారు.

ఇండో-పాక్ సంబంధాలపై వచ్చిన ప్రశ్నలకు ప్రధాని మాక్మిలన్ సమాధానమిస్తూ, చైనా దురాక్రమణవల్ల భారత ఉపఖండానికి సంభవించిన ప్రమాదం దృష్ట్యా తాము ప్రధాని నెహ్రూ, అయూబ్‌ఖాన్‌లతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నట్టు ప్రధాని మాక్మిలన్ చెప్పారు.

చైనా దురాక్రమణను ప్రతిఘటించే నిమిత్తం, బ్రిటన్ ఇండియాకు ఆయుధసామగ్రి సరఫరా చేయడానికి నిశ్చయించినప్పుడు ఏ షరతులను విధించారని కన్సర్వేటివ్ సభ్యుడు శ్రీ రోనాల్డ్ రస్సెల్ ప్రశ్నించారు.

ఏరకమైన ఆయుధాలు సరఫరా చేస్తునారని లేబర్‌పార్టీ సభ్యుడు శ్రీ రిజినాల్డ్ పారెన్సన్ ప్రశ్నించారు.

శ్రీ శాండిస్ సమాధానమిస్తూ అన్నారు: "కొద్ది ఆయుధాలను మాత్రమే పంపించడానికి నిశ్చయించాము. మొదటి సారిగా పంపుతున్న ఆయుధాలు కొద్దిరోజుల లోనే ఢిల్లీ చేరనున్నవి మిగిలినవానిని కూడ విమానాలు, నౌకలద్వారా త్వరలో పంపుతున్నాము. అయితే ఇందుకు ప్రత్యేకమైన షరతులేవి విధించడం జరగలేదు."

ఆయుధాల సరఫరా కొనసాగింపు తప్పనిసరిబంధమైన ఆర్థిక తదితర నిబంధనల విషయమై బ్రిటన్ భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నది

ఇండియాకు ఆయుధాలను సప్లయి చేస్తున్న ఇతర దేశాలతో కూడా బ్రిటన్ సంప్రతింపులు జరుపుతున్నది.

ఇండో, పాక్ సంబంధాలపై వచ్చిన ప్రశ్నలకు ప్రధాని మాక్మిలన్ సమాధానమిస్తూ చైనా దురాక్రమణ సంఘటన ఫలితంగా భారత ఉప ఖండానికి సంభవించిన ప్రమాదం దృష్ట్యా బ్రిటన్ ప్రధాని నెహ్రూ, అయూబ్‌ఖాన్‌లతో నిత్యం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని చెప్పారు.

ఆయనింకా ఇలా అన్నారు

"చైనా దురాక్రమణవిషయమై పాకిస్తాన్ భారతదేశాలు తమ దృక్పథాన్ని వివరిస్తూ మనకు లేఖలు వ్రాసినవి.

"ఇతర కామన్వెల్త్ నాయకులతో మేము జరుపుతున్న రహస్యమైన ఉత్తర ప్రత్యుత్తరాలను గురించి తెలియజేయవలసిందిగా సభ్యులు కోరరని నేను ఆశిస్తున్నాను."

ఇండియాకు బ్రిటన్ ఆయుధ సహాయం

శ్రీ చాగ్లా కృతజ్ఞత

లండన్ నవంబరు 16—శాండియుత [illegible] రిస్తున్న భారతదేశం చైనా దురాక్రమణ ఫలితంగా ఆయుధాలను చేబట్టవలసి వచ్చిందని లండన్‌లో భారత హైకమీషనర్ శ్రీ ఎం. సి. చాగ్లా ఇక్కడ ప్రసంగిస్తూ చెప్పారు

ఇక్కడి వై ఎమ్ సి ఎ హాలులో ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో ఏర్పాటు చేసిన సభలో శ్రీ చాగ్లా ప్రసంగిస్తూ భారతదేశం ఆయుధాలను చేపట్టవలసి వచ్చినందుకు ప్రధాని నెహ్రూ కొంత బాధపడినప్పటికి చైనా దురాక్రమణను త్రిప్పికొట్టడానికై యావద్భారత ప్రజానీకం ఆయనకు అండగా వున్నందుకు శ్రీ నెహ్రూ సంతోషించవలసి వున్నదని అన్నారు.

రెండు ప్రపంచయుద్ధాలలోను బ్రిటన్‌తో కలసి భారతీయులు పోరాడారని చెబుతూ ఆ విధంగానే ఈ క్లిష్టస్థితిలో బ్రిటన్ ఇండియాకు ఆయుధ సహాయం చేస్తున్నందుకు తన కృతజ్ఞత వెల్లడించారు

స్వేచ్ఛా దేశాలకు నాటోకూటం పార్లమెంటేరియన్‌ల సిఫార్సు

పారిస్, నవంబర్ 16— నాటో కూటం పార్లమెంటేరియన్ మహాసభ నిన్న ఇక్కడ జరిగింది చైనా ఇండియాపై సైనిక దాడి జరిపి భారత భూభాగాన్ని ఆక్రమించినట్టు మహాసభ గుర్తించినదని స్వేచ్ఛా దేశాలు ఆయుధాలు, ఇతర వస్తువులను సరఫరాచేసి ఇండియాకు తోడ్పడ వలసిందిగా సిఫారసు చేస్తూ తీర్మానించారు. ఒక స్వేచ్ఛా దేశంపై మరొకదేశం ఇటువంటి దాడి జరపడమనేది అన్ని స్వేచ్ఛాదేశాలకు బాధాకరమైన విషయమని ఆ తీర్మానంలో వివరించారు.

రాబర్ట్ మెంజిస్ వైఖరి

కాన్‌బెరా, నవంబరు 16 — ఇండియా అలీనవిధానాన్ని అనుసరిస్తున్నందువల్ల కామన్వెల్త్‌దేశాలు దానికి ఆయుధసహాయం చేయవచ్చునా? లేదా? అన్నసమస్య తనకు సంక్లిష్టమైనదని ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ రాబర్ట్ జి మెంజిస్ నిన్న ఇక్కడ ప్రతినిధులసభలో చెప్పారు.

మరికొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ ఇండియాకు ఆయుధసహాయం చేయాలన్న సూతన ఏ కామన్వెల్త్ దేశం నుంచి తమకు రాలేదని ఈ విషయమై కామన్వెల్త్ సభ్యులమధ్య చర్చలేవీ జరగడం లేదని తెలియజేశారు

కాని ఆస్ట్రేలియా మాత్రం ఢిల్లీ లోని దౌత్యవర్గాలద్వారా తాను చేయగలిగిన సహాయం విషయమై సంప్రతింపులు జరుపుతున్నట్టు శ్రీ మెంజీస్ వెల్లడించారు.

ఒరిస్సా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి అవకాశాలను 19 మంది సభ్యులుగల జపాన్ నిపుణుల బృందం పరిశీలించగలదని టోక్యో వార్త.

తుపాకులవిరాళం

జైపూర్, నవంబర్ 16— విదేశాలలో తయారయిన 175 రైఫిళ్ళు, రివాల్వర్లు, స్వదేశంలో తయారయిన 2094 రైఫిళ్ళు నేటి అత్యయిక పరిస్థితిలో ప్రభుత్వానికి బహుమానంగా ఇవ్వగలనని బికానీర్ మహారాజ కరణ్ సింగ్ రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాకు ఒక లేఖ వ్రాశారు.

వీరిలో చాల భాగం ప్రథమ, ద్వితీయ ప్రపంచ సంగ్రామాల కాలంలో శ్రీ కరణ్‌సింగ్ పితామహులైన మహారాజ గంగాసింగ్, తండ్రి గారైన మహారాజ సాదుల్‌సింగ్‌లు సేకరించినవేనట.

ఇవిగాక మరికొంత ఆయుధ సామగ్రిని ఇవ్వడానికి కూడా శ్రీ సింగ్ తన సన్నద్ధతను వెల్లడించారు

లోకసభ సమావేశం

ఈ నెల 23 వ తేదీన ముగియ వచ్చునని మంత్రి శ్రీ సిన్హా ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16— ప్రస్తుత అత్యవసర లోకసభ సమావేశం ఈ నెల 23 వ తేదీన ముగియ వచ్చునని పార్లమెంటు వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు లోకసభలో తెలియజేశారు.

లోకసభ ముందున్న అన్ని బిల్లులు నవంబరు 23 వ తేదీకల్లా ఆమోదింపబడగలవని ప్రభుత్వం ఆశిస్తున్నదని, బిల్లుల ఆమోదం ఆ తేదీకి ముగియక పోయినట్టయితే ఒకటి రెండు రోజులు సమావేశాలను పొడిగించవలసి వస్తుందని కూడా ఆయన వివరించారు.

జనరల్ ఇన్స్యూరెన్స్ [illegible] ఉపమంత్రిణి శ్రీమతి [illegible] వారంనాడు లోకసభ [illegible]

రాష్ట్రంలో రెండు దుక్కి ఇనుము కర్మాగారాలు

ప్రయివేటు రంగంలో స్థాపనకు లైసెన్సులు మంజూరు చేసినట్టు కేంద్ర మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 16—

ఆంధ్రప్రదేశ్‌లో ప్రయివేటు రంగంలో రెండు దుక్కి ఇనుము కర్మాగారాల స్థాపనకు లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందని కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో తెలియజేశారు

శ్రీ పి. వెంకటసుబ్బయ్య అడిగిన ఒక ప్రశ్నకు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ, రాష్ట్రంలో మరొక దుక్కి ఇనుము కర్మాగారం స్థాపనకు లైసెన్సు మంజూరు చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సంస్థ దరఖాస్తు చేసిందని ఈ విషయం పరిశీలనలో వున్నదని చెప్పారు.

ప్రయివేటు రంగంలో ప్రస్తుతం స్థాపితమవన్న దుక్కి ఇనుము కర్మాగారాలు ఒక్కొక్కటి ఏటా లక్ష టన్నులు ఉత్పత్తిచేసే శక్తి కలిగి వుంటాయని ఆయన అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం అంతకుముందు శ్రీ రామేశ్వర తాంతియా అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, స్థానికంగా లభ్యమయ్యే ముడిఇనుమూ, కోక్ వినియోగించి ఆంధ్రప్రదేశ్‌లో దుక్కి ఇనుము ఉత్పత్తి చేయడం సాధ్యమని పరిశోధనలవల్ల వెల్లడి అయిందని చెప్పారు.

ప్రస్తుత ప్రణాళిక కాలంలోనే ఆంధ్రప్రదేశ్‌లో దుక్కి ఇనుము ఉత్పత్తిచేయాలని సంకల్పించినట్టు శ్రీ ఎన్. జి. రంగాకు ఆయన తెలియజేశారు

ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు కర్మాగారం స్థాపించే అవకాశాలను గురించి పరిశీలించడం జరుగుతుందా? అని శ్రీమతి లక్ష్మీకాంతం ప్రశ్నించగా, ఈ సమస్య లేదని అన్నారు.

ఉక్కు కర్మాగారం స్థాపనకు స్థల నిర్ణయానికై ప్రతి ప్రాంతంలో పరిశీలన సాగుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో లభ్యమయ్యే ముడి వస్తువులను జంషెడ్‌పూర్‌లోని "నేషనల్ మెటలర్జికల్ లేబొరేటరీ"లో పరిశోధించడం జరిగిందని, ఈ ముడి పదార్థాలతో దుక్కి ఇనుము ఉత్పత్తి సాధ్యమేనని ఈ ప్రయోగాల వల్ల తేలిందని ఉపమంత్రి శ్రీ పి. సి. సేఠీ తెలియజేశారు.

తాజావార్త

న్యూఢిల్లీ, నవంబర్ 16—

సీఫాలోని వాలాంగ్ రంగంలో పెక్కు భారతీయ స్థావరాలపై చైనా దురాక్రమణ దారులు నేటి తెల్లవారుఝామున అర్థచంద్రాకృతిలో పెద్దపెట్టున తిరిగి దాడులు ప్రారంభించారు.

నేటి సాయంకాలం 5-30 గంటలవరకు ఉభయ సేనలమధ్య తీవ్రమైన పోరాటం జరుగుతున్నట్టు వార్తలు వచ్చాయి.

బ్రిటన్ నుంచి రక్షణ పరికరాలు కొనుగోలుకు పశ్చిమ జర్మనీ అంగీకారం

బాన్, నవంబర్ 16— బ్రిటన్ నుంచి 26.5 కోట్ల మార్కుల విలువగల రక్షణ పరికరాలు కొనుగోలుకు సంబంధించిన ఒడంబడికపై సంతకం చేయడానికి పశ్చిమ జర్మనీ అంగీకరించినదని రక్షణ మంత్రిత్వ శాఖ మొన్న రాత్రి ఒక ప్రకటన చేసింది.

పశ్చిమ జర్మనీ రక్షణ మంత్రి ఫ్రాంజ్ జోసఫ్ స్ట్రాస్, బ్రిటిష్ రక్షణ మంత్రి పీటర్ థ్రాసీ క్రాస్‌ల మధ్య సంభాషణలు జరిగిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది.

ఇండియాకు 59 దేశాల సమర్థన

న్యూఢిల్లీ, నవంబర్ 16— ఇంత వరకు ప్రపంచంలోని 59 దేశాలు, చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా భారతదేశం జరుపుతున్న పోరాటాన్ని సమర్థిస్తూ, తమ సానుభూతిని ప్రకటించినవి.

బర్మా, నేపాల్, ఇండోనేసియా, యుగోస్లావియా వంటి కొన్ని తటస్థ దేశాలు, పాకిస్తాన్, సోవియెట్ రష్యా, తూర్పు యూరప్ దేశాలు ఈ సంఖ్యలో లేవు.

ప్రధాని నెహ్రూ 114 దేశాల ప్రభుత్వాధినేతలకు లేఖలు వ్రాశారు. ఒక్క అల్బేనియా మాత్రం ఇంత వరకు చైనాను బలపరచింది. ఇంకా వివిధ దేశాలనుంచి సమాధానాలు చేరవలసి వున్నవి.

ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు

పెంచడానికి నిర్ణయించినట్టు హోంమంత్రి శ్రీ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 16 — కేంద్ర ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 నుంచి 58 సంవత్సరాలకు పెంచడానికి మొత్తం మీద నిర్ణయం జరిగినట్టేనని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న హోంవ్యవహారాల శాఖ పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘం సమావేశంలో తెలియజేశారు

ఈ విషయంపై కేంద్ర మంత్రివర్గం తుది నిర్ణయం చేయవలసి వున్నదని, వచ్చే నెలలో మంత్రివర్గం నిర్ణయం ప్రకటించవచ్చునని ఆయన చెప్పారు.

ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాలకు పెంచే విషయంలో వారి శరీర దారుఢ్యం సామర్థ్యతకూడా, నిశితంగా వరిగణించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

రాష్ట్రాలుకూడా ఈ పద్ధతి నవలంబించాలన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని ఆయన చెప్పారు.

ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపుదల విషయంలో సంప్రదింపుల సంఘం సభ్యులు కొందరు వ్యతిరేకించినట్టు తెలుస్తున్నది.

చైనాతో పోరాటానికి ఫిజో సంసిద్ధత

తాము గెరిల్లా దళాన్ని నిర్మించగలమని లండన్‌లో తిరుగుబాటునాయకుని ప్రకటన

లండన్, నవంబర్ 16—

చైనా దురాక్రమణదారులను ప్రతిఘటించడానికి, ద్వితీయ ప్రపంచ యుద్ధంలో జపాన్ వ్యతిరేకంగా పోరాడినటువంటి గెరిల్లా దళాన్ని తయారు చేయడానికి నాగజాతివారు సిద్ధంగా లేరని నాగ తిరుగుబాటు నాయకుడు శ్రీ ఏ. జెడ్ ఫిజో నిన్న ఇక్కడ చెప్పారు.

నాగా కొండలపై సైనిక చర్యలను తొలగించే పక్షంలో తాము ఈ సేవను తయారు చేయగలమని ప్రధాని నెహ్రూకు ఒక కేబుల్ పంపినట్టుకూడా ఆయన నిన్న ఇక్కడ పత్రికాగోష్ఠిలో వెల్లడించారు.

దాని ప్రధాని నెహ్రూ అంగీకరిస్తే "నాగ జాతీయ దళాలు" తమ సొంత అధికారం ఆధ్వర్యంలో చైనాతో పోరాడగలవు. అయితే మొత్తంమీద భారత సైన్యం వీరికి సహకరించగలదని ఫిజో తెలియజేశారు.

తన సైనిక ఏర్పాటు ఏదాదికి కాని అంతకన్న మించికాని వుండవలసివస్తే అప్పుడు నాగజాతి ప్రతిపత్తిని గురించి ఒక మహాసభ ఏర్పాటు చేయాలని తాను సూచించినట్టు కూడా ఫిజో వెల్లడించారు.

క్యూబాకు రష్యా ఆర్థిక నైతిక సహాయం తప్పక వుండగలదని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మైఖేల్ సుస్లోవ్ హామీ ఇచ్చినట్టు సోఫియా నుంచి వార్త.

ఇండియాకు జపాన్ ట్రక్కులు

లండన్, నవంబరు 16—ట్రక్కులను వెంటనే సరఫరా చేయవలసిందిగా ఇండియా, జపాన్ ప్రభుత్వాన్ని కోరినట్టు ప్రధాని ఇతర ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ తెలియజేశారు.

మిలిటరీ ట్రక్కులుగాక మామూలు ప్రయోజనాలకు వినియోగపడే ట్రక్కులను మాత్రం తాము సప్లయి చేయగలమని జపాన్ ప్రభుత్వం ఇండియాకు తెలియ జేసినట్టు ఆయన చెప్పారు.

ఈ షరతులకు భారత ప్రభుత్వం అంగీకరించి నట్టయితే ఢిల్లీ అభ్యర్థనను జపాన్ మరొకసారి పరిశీలించగలదని ఒకసారంటూ తమ ట్రక్కులను ఇండియాకు పంపిన తరువాత తమ ట్రక్కులను ఫలానా ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలని షరతులు కోరడం జరగదని ఆ ప్రతినిధి వివరించారు

నీటి సప్లై పథకానికి బ్రిటన్ సహాయం

విజయవాడ మునిసిపాలిటీ అభ్యర్థన

హైదరాబాద్, నవంబర్ 16— నీటి సరఫరా పథకానికి లక్ష 81 వేల రూపాయలు ఋణం యివ్వవలసిందిగా విజయవాడ మునిసిపాలిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థించింది.

చైనా దురాక్రమణ : 60 మంది ఇరాక్ ప్రముఖుల ఖండన

న్యూఢిల్లీ, నవంబరు 16—ఇండియాపై చైనా జరిపిన దురాక్రమణను ఖండిస్తూ, ఇండియానే పూర్తిగా బలపరచగలమని, ఇరాక్‌లోని 60 మంది రాజకీయ నేతలు, న్యాయవాదులు, ప్రొఫెసర్లు, రచయితలు తెలియజేస్తూ ప్రధాని నెహ్రూకు లేఖ పంపారు.

ఈ లేఖను బాగ్దాద్‌లోని భారత రాయబారికి గత మంగళవారంనాడు అందజేశారు.

కూరగాయల ధరల పెరుగుదలనిరోధానికి రాష్ట్ర ప్రభుత్వ పథకం

— వ్యవసాయ శాఖ ప్రతినిధి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 16—

అత్యయిక పరిస్థితి దృష్ట్యా అదికాహారోత్పత్తికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ వారు కొన్ని ప్రత్యేక పథకాలను తయారు చేస్తున్నట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

కాయగూరలను, పండ్లను పండించడానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధిక శ్రద్ధ తీసుకొంటుందని భావిస్తున్నారు.

హైదరాబాద్, విజయవాడ, కోయంబతూరు, అరకు లోయ ప్రాంతాలలోను పండ్లు, కాయగూరల అభివృద్ధికి ప్రత్యేక పథకాలను రూపొందిస్తున్నట్టు వ్యవసాయ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇందుకుగాను కూరగాయలను పండించే రైతులకు ప్రభుత్వం అవసరమైన సహాయం చేస్తుంది.

అయితే ఈ సహాయం ధన రూపంలో కాకుండా వస్తు రూపంలో వుంటుందని వ్యవసాయ శాఖ ప్రతినిధి చెప్పారు.

ఈ విషయంలో వ్యవసాయ శాఖ నిబంధనలు రైతులకు ఇతోధికంగా తోడ్పడుతుంది.

కూరగాయలు పండించే రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా అమ్మకం ఏర్పాట్లు కూడా చేస్తుందని తెలియ వచ్చింది.

వర్తకులు తమ స్వలాభం కోసం ధరలు పెంచకుండా నిరోధించడానికి మార్కెట్‌లో ఎంత సరకును విడుదల చేయాలన్న విషయాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ పరిశీలించి నిర్ణయిస్తుందని కూడా ఆ ప్రతినిధి వెల్లడించారు.

సహకార పద్ధతిలో మొబైల్ పద్ధతిలో కూరగాయలుపండే ప్రాంతాలనుంచి వాటిని చేరవేసి ఎరగు ప్రాంతాల మార్కెట్‌లో విడుదల చేయడంద్వారా ధరలను అదుపులో వుంచవచ్చునని అధికారులు భావిస్తున్నారు.

హైదరాబాద్ నగరంలో కూరగాయలు పండించడానికి ప్రత్యేక పథకాలను తయారు చేస్తున్నారు.

సరిహద్దు పోరాటంవల్లనే హైదరాబాద్‌లో కూరగాయలధరలు పెరిగినవా అని ప్రశ్నించగా వ్యవసాయశాఖ ప్రతినిధి ఈ విధంగా సమాధానమిచ్చారు:

"కూరగాయల ధరల పెరుగుదల యుద్ధం కారణంకాదు. కొన్నిచోట్ల, అధికవృష్టివల్ల, మరికొన్నిచోట్ల, అనావృష్టివల్ల కూరగాయల దిగుబడి తగ్గింది. అందువల్లనే ధరలు పెరిగాయి."

దక్షిణమండల వ్యవసాయోద్యోగుల సమావేశం

దక్షిణ మండలిలో ఆహారధాన్యాల ధరలను అదుపులో వుంచడానికి అవసరమైన సమన్వయ పథకాలను రూపొందించేనిమిత్తం ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ, మైసూరు రాష్ట్రాల వ్యవసాయశాఖోద్యోగులు ఈనెల 21నుంచి మద్రాసులో సమావేశమౌతారని రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రతినిధి వెల్లడించారు.

యుద్ధరంగంలోని సైనికులకు అమెరికా, బ్రిటన్ ఆయుధాలు

—సరఫరా జరిగినట్టు ఢిల్లీలో ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 16—

అమెరికా, బ్రిటన్ దేశాలనుంచి ఇటీవల ఇండియాకు వచ్చిన ఆయుధాలను నీఫా, లడఖ్ ప్రాంతాలలోని భారత సేనలకు అందజేశామని రక్షణశాఖ ప్రతినిధి నిన్న ఇక్కడ ప్రకటించారు.

నిన్న సాయంత్రం ఆయన పత్రికలకులు, బ్రెన్, స్టెన్ తుపాకులవంటి ఆటోమాటిక్ ఆయుధాలు వున్నవి అయితే మన సేనలకు ఇప్పటివరకు వున్న పాత. 303 రైఫిల్స్ వున్నవి.

"ఇండియా రెండు మూడు సంవత్సరాలలో తన సేనలకు ఆటోమాటిక్ రైఫిల్స్ అందజేయగలదని ఆశిస్తున్నాను. దేశంలోనే ఆటోమాటిక్ రైఫిల్స్‌ను ఉత్పత్తి చేయడం ప్రారంభించింది.

"సైనికులకు చలికాలం దుస్తులను పంపించడం జరిగింది. ఈ దుస్తులను వినియోగించే సామగ్రి స్వదేశంలోనే లభ్యమౌతున్నది. యుద్ధరంగంలో వున్న సైనికులకు చలికాలం వినియోగించే బూట్లనుకూడా సరఫరా చేస్తున్నారు."

వారితో మాట్లాడుతూ, అయితే ఇలాంటివి మన సేనలు ఉపయోగిస్తున్నదీ లేనిది తాను చెప్పజాలనని ఆయన అన్నారు.

భారతసేనలు వినియోగిస్తున్న ఆయుధాలకు ఇవి భిన్నమైనవికావని అందువల్ల భారత సైనికులకు వాటి వినియోగంలో తర్ఫీదు ఇవ్వవలసిన అవసరంలేదని ఆయన అన్నారు.

ఆటోమాటిక్ రైఫిల్స్, ఆయుధాలు మనకు తగినన్నివేవని ఇండియాలోను, విదేశాలలోని ప్రజలు అభిప్రాయపడుతున్నారని ఒకవిలేకరి పేర్కొనగా రక్షణశాఖ ప్రతినిధి ఈ క్రింది సమానమిచ్చారు :

"భారత సేనలకు చిన్నరకం మరకుపాలన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని ఆయన చెప్పారు.

ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపుదల విషయంలో సంప్రదింపుల సంఘం సభ్యులు కొందరు వ్యతిరేకించినట్టు తెలుస్తున్నది.

బెర్లిన్ సమస్యపై అమెరికా వైఖరి

వాషింగ్టన్, నవంబర్ 16 — ఎట్టి పరిస్థితులలోను తాము బెర్లిన్‌నుంచి వైదొలగబోమని అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ అమెరికా కాంగ్రెసు సంఘ సమావేశంలో చేసిన ప్రకటనను నిన్నరాత్రి ఇక్కడ విడుదలచేశారు.

"అయ్యా అలవాటుచొప్పున వస్త్రాసం యిస్తేస్తున్నారు! మీ జబ్బేమిటో చెప్పండి, చాలు"

1962 నవంబర్ 17 శనివారం
శ్రీ శుభకృత్‌నామ సంవత్సర
కార్తీక బహుళ షష్ఠి
షష్ఠి సా॥ 5-48
పుష్యమి రా॥ 12-4
వర్జ్యం ఉ॥ 7-21 నుంచి 9-1 వరకు

1962 నవంబర్ 18 ఆదివారం
శ్రీ శుభకృత్‌నామ సంవత్సర
కార్తీక బహుళ సప్తమి
సప్తమి రా॥ 6-50
ఆశ్లేష రా॥ 1-55
వర్జ్యం ప॥ 1-50 నుంచి 3-33 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

చైనా దురుద్దేశాలు

"ఇండియా సరిహద్దులపై పెద్ద ముట్టడిని జరపడానికి చైనాను ప్రేరేపించిన కారణాలేవి?"—ఈ ప్రశ్నను మన దేశంలోనే కాదు, అన్యదేశాలలో కూడా పెక్కుమంది నేడు అడుగుతున్నారు; దీనికి సమాధానం చెప్పుకొనడానికి ప్రయత్నిస్తున్నారు.

కొంతకాలంపాటు మన దేశంలో అమెరికన్ రాయబారిగా పనిచేసి వెళ్ళిన శ్రీ చెస్టర్ బౌల్స్ (ప్రస్తుతం ఈయన ప్రెసిడెంట్ కెనెడీకి విదేశ వ్యవహారాలలో స్పెషల్ అసిస్టెంట్‌గా వుంటున్నారు) ఒక టెలివిజన్ ఇంటర్‌వ్యూలో చైనా చర్యకు బహుశా ఈ క్రింద పేర్కొన్నవి కారణాలు కావచ్చునని సూచించారు

(1) ఒక కమ్యూనిస్టు దానికి, ఒక నాన్-కమ్యూనిస్టు దేశానికి వివాదం పొడగితే, సోవియెట్ యూనియన్ దేన్ని సమర్థిస్తుంది? చైనాకు యుద్ధపరికరాలను సరఫరా చేయడం నిలిపివేసిన తర్వాత సోవియెట్ యూనియన్ కొన్ని ట్రాన్స్‌పోర్ట్ విమానాలను ఇండియాకు విక్రయించింది; మిగ్ ఫైటర్ విమానాలను ఈమ్మడానికి, వాటిని ఇండియాలో నిర్మించుకొనడానికి కావలసిన యంత్ర పరికరాలను సరఫరా చేయడానికి సమ్మతించింది. ఇంతేకాక, ఇండియాకు ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో తోడ్పడుతున్నది అల్బేనియా, యుగోస్లావియా, క్యూబా విషయంలో సోవియెట్ వైఖరిని, విధానాలను చైనా నిశితంగా విమర్శిస్తున్నది; కమ్యూనిజం మూలస్థంభాలకే కృశ్చెవ్ యెసరు యిలా, బట్టుగా కృశ్చెవ్‌ను థిమేటర్ పర్చుతున్నది. చెదురు ఏర్పాటు లేదిన ఇండియాతో జరుగుతున్నంత సరిహద్దు సంఘర్షణలను సరిహద్దు యుద్ధంగా మార్చితే, కృశ్చెవ్‌ను మరింత చికాకు పరచవచ్చు గదా! ఇండియా పట్ల తన వైఖరిని ఆయన వెంటనే మార్చుకొనకపోతే, కమ్యూనిజానికి ద్రోహం చేస్తున్నాడని ఆయనను మరింతగా అల్లరిపెట్టవచ్చు గదా!

(2) పెద్ద ముట్టడిని జరిపి, సరిహద్దులలో తాను పెద్ద విజయాలను సాధిస్తే నేపాల్, సిక్కిం, భూటాన్‌లు ఇండియాను తాము నమ్ముకొంటే మరి రక్షణ లేదన్న నిర్ణయానికి రావచ్చు; భయపడిపోయి, ఇవి తమంతగా చైనాకు స్వామంతరాజ్యాలు కావచ్చు. ఛేదా, వాటిపై దాడిచేసి, ఆక్రమించుకొన్నా ఆక్రమించుకో వచ్చు. ఇందువల్ల తన ప్రతిష్ఠ తప్పక పెరుగుతుంది ఇండియా పీఠభూములపై వెంటనే దండయాత్ర చేసే ఉద్దేశం తనకు లేకపోయినా, ముమ్మంచు అట్టి ముట్టడిని జరుపడానికి కావలసిన కీలక స్థానాలు ఇప్పుడు తన చేజిక్కగలవు.

(3) తనకు పెట్రోల్ చాలా కొంతగా పన్నది ఇందువల్ల తన బస్సులు, లారీలు మొదలైనవాటికి బొగ్గును వాడుకోవలసి వస్తున్నది. అస్సాం రాష్ట్రాన్ని ఆక్రమించుకోగలిగితే, అక్కడి పెట్రోల్ గనులు తనకు సంక్రమిస్తాయి అస్సాంలోనైనా విశేషంగా పెట్రోల్ లేకపోవచ్చు అయినా, తన కొరకు తమ తీర్పుడానికి కొంతవరకైనా అక్కడి గనులు ఉపయోగిస్తాయి పైగా అస్సాం ప్రాంతాలకు చెందిన కొండ జాతివారిలో భారత ప్రభుత్వం పట్ల కొంత అసంతృప్తి కనబడుతున్నది. నాగజాతివారిలో కొందరు కొన్నేళ్ళుగా తిరుగుబాటు చేస్తున్నారు. ఆ ప్రాంతాన్ని సులభంగా జయించడానికి ఈ అసంతృప్తి తనకు తోడ్పడవచ్చు

(4) తన ప్రణాళికలు ఆశించినట్టుగా కొనసాగడం లేదు. ఏవో కొన్ని చిక్కులు తప్పకపోయినా, ఇండియా తన పంచవర్ష ప్రణాళికలను మొత్తంపై జయప్రదంగా నిర్వహించుకొనగలుగుతున్నది. దానికి బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా మొదలైన పాశ్చాత్య రాజ్యాలతోపాటు కమ్యూనిస్టు రాజ్యాలు కూడా ప్రణాళికల నిర్వాణలో చేదోడు, వాదోడుగా వుంటున్నాయి ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో ఇండియా సాధించిన—సాధిస్తున్న — పురోగతి వల్ల ఆసియా, ఆఫ్రికా దేశాలలో దాని పరపతి పెరుగుతున్నది దాని సరిహద్దులపై పెద్ద ముట్టడిని కొనసాగిస్తే విధిగా అది తన సాధనసంపత్తిలో అత్యధిక భాగాన్ని యుద్ధ కృషికి మరలించవలసివస్తుంది ఇందుమూలంగా ఆర్థికంగా, పారిశ్రామికంగా దాని పురోగతి స్తంభించిపోతుంది; అది శక్తి విహీనమైపోతుంది ఇందు మూలంగా ఆసియా, ఆఫ్రికా ఖండాలలో పైచేయి తనదే కావచ్చు.

(5) తన ప్రణాళికలు సరిగా కొనసాగనందున, దేశంలో దుర్భిక్షం ప్రబలినందున ప్రజలలో అసంతృప్తి ప్రబలుతున్నది. "ఇండియా నుంచి ప్రమాదం" అనే నినాదంతో యుద్ధాన్ని ప్రారంభిస్తే, ప్రజల దృష్టిని అంతరంగిక సమస్యలపైనుంచి మరలించవచ్చు.

శ్రీ చెస్టర్ బౌల్స్ పేర్కొన్న ఈ కారణాలకు మరొకదాన్ని కూడా కలపవచ్చు మన దేశం అంతరంగిక పరిస్థితులను చూచి, ఇక్కడ విభేదాలు పెచ్చుపెరిగినవని, ఆర్థిక, ప్రభుత్వ వ్యవస్థలు శిథిలావస్థలోకి వచ్చినవని చైనా భ్రమపడి వుండవచ్చు ఈ విధమైన భ్రమ దానికి కలగడానికి బహుశా ఈ క్రింది విషయాలు తోడ్పడి వుండవచ్చు; మరికొన్నింటిని కూడా కలపవచ్చు. మాకు తోచినంతవరకు ఆ కారణాలివి

(1) "స్వతంత్ర ద్రవిడస్తాన్" నినాదంతో తలయెత్తిన ద్రవిడ మున్నేత్ర కజగం మొన్నటి జనరల్ ఎన్నికలలో ఎన్నదగు విజయాలను సాధించగలిగింది

(2) కేరళలోనే కాక, మరికొన్ని చోట్ల కూడా ముస్లిం లీగ్ తిరిగి రాజకీయ రంగంలో నిలిచింది

(3) కుల, మత, ప్రాంతీయ తత్వాలు, భాషా విభేదాలు హెచ్చుతున్నవని, విచ్ఛిన్నకర శక్తులు ప్రబలుతున్నవని భావించి, వాటిని నిరోధించడానికి తగు మార్గాలను సూచించవలసిందిగా మనం కొన్ని ప్రత్యేక ఉపసంఘాలను నియమించాము.

(4) పెక్కు పరిశ్రమలలో సమ్మెలు వగైరా జరిగినవి, ఉత్పత్తి కుంటువడింది.

(5) విదేశీ మారక ద్రవ్యం లోపం కారణంగా తృతీయ పంచవర్ష ప్రణాళికలో రెండవ సంవత్సరం పథకాలు అనుకొన్నంత సాఫీగా కొనసాగలేదు

(6) భూమిశిస్తుల పెంపకాన్ని వ్యతిరేకిస్తూ ప్రజోద్యమాలను కొనసాగిస్తామని, ప్రతిపక్షాలు అందుకు సన్నద్ధపడుతున్నాయి

(7) ప్రభుత్వంలో అవినీతి పెరుగుతున్నదని దాని నివారణకు కావలసిన చర్యలను సూచించడానికి ఒక కమిటీని నియమించాము

వీటి నన్నింటిని గురించి తన రాయబారి కార్యాలయం ద్వారా, ఇతర మార్గాలద్వారా ఎప్పటికప్పుడు విటున్న చైనా తాను ఒక్క తోపుతో తన్నితే భారత ప్రభుత్వ సౌధం కూలిపోగలదని, భారత కార్మిక, కర్షక వర్గాలు తనకు హార్దిక స్వాగతమివ్వగలరని వెర్రి మొర్రి అంచనాలను వేసుకొని వుండవచ్చుగదా? ఒక వైపున తన సరిహద్దు స్థావరాలపై ముట్టడి జరుపుతూనే "హిందీ-చీనీ భాయ్ భాయ్" అంటూ చైనీస్ సైనికులు నినాదాలు చేశారంటే, భారత ప్రజాసామాన్యం తనను అభిమానించగలదనే దుర్భ్రమకు చైనా ప్రభుత్వాధినేతలు లోనైనారనే తీర్మానించుకోవచ్చుగదా?

ఏ దుర్భ్రమలతో, ఏ దురాశలతో, ఏ దుశ్చింతలతో చైనా మనపై దండెత్తి వచ్చినా, నలుబదిరెండు కోట్ల భారతీయులు తనను ప్రతిఘటించడానికి కంకణధారులైనారని ఈ సరికి చైనాకు స్పష్టపడి వుండాలి ఇంతేకాక, ప్రపంచ ప్రజలే తనను అసహ్యించుకొంటున్నారని కూడా విశదమై వుండాలి. దీని తర్వాత చైనా బుద్ధికలిగి మెలగకపోతే, తన పాప ఫలితాన్ని అది అనుభవించి తీరుతుంది

పదరా! ఇక పదరా!

శ్రీ సి. నారాయణరెడ్డి

పదరా! ఇక పదరా!
కదనభేరి వినిపించెను
కదం దొక్కి పదరా!
పగవానికి తలవంచుట
నగుబాటే కదరా॥ పదరా॥

మంచుకొండ ఒడిలోపల
మంటలు రేపీ
భరతమాత యెదలోపల
బాకులు నాటీ
అది గదిగో! చైనా సరి
హద్దు దాటి వస్తున్నది,
సింగంలా హుమ్మని గ
ర్జించి దూకరా॥ పదరా॥

శాంతికి హారతు లెత్తే
జాతి మనదిరా
నైయ్యాయికి జోత లిడే
నీతి మనదిరా!
కానీ—మన బొలిమేరల
కబళించే రాకాసిని
నెత్తుమ గ్రక్కించనిదే
నిదురబోమురా॥ పదరా॥

గుండెల్లో పొరషాగ్ని
మండుచుండేగా
కండలు పొంగులు వారగ
దండు నడపరా!
బొందిలోన కడ నెత్తురు
బొట్టు మిగులు వరకు-తొడ
గొట్టి ముందు కురుకు-నీ
దీక్షయె మన దేశానికి
దివ్య రక్షరా॥ పదరా॥

దురాక్రమణ ప్రతిఘటనకు ద్వితీయ రక్షణశ్రేణి నిర్మాణం

యూనివర్శిటీ విద్యార్థులకు ఎన్. సి. సి. శిక్షణ నివ్వాలని కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 16—

ప్రస్తుత ఆత్యయిక పరిస్థితిలో ద్వితీయ రక్షణశ్రేణిని నెలకొల్పే నిమిత్తం యూనివర్శిటీ విద్యార్థులందరికి ఎన్ సి సి శిక్షణను నిర్బంధం చేయడానికి నిర్ణయించబడింది

నిన్న ఇక్కడ జరిగిన హోంవ్యవహారాల శాఖ పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘం సమావేశంలో కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ విషయాన్ని ప్రకటించినట్టు తెలుస్తున్నది

సరిహద్దు ప్రాంతాలలోని దృఢకాయులైన వారందరికి రైఫిల్ శిక్షణ నివ్వడానికి ప్రభుత్వం ఇదివరకే నిశ్చయించింది

దేశంలో ద్వితీయ రక్షణశ్రేణి ఏర్పాటుకు అమలు జరుపుతున్న పథకాన్ని [illegible] శ్రీ శాస్త్రి ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యులకు వివరించారు

పార్లమెంటు సభ్యులకు రైఫిల్ శిక్షణ

ఇక్కడి జాతీయ రైఫిల్ శిక్షణ సంఘం పార్లమెంటు సభ్యులకు రైఫిల్ శిక్షణ కోర్సును ఏర్పాటుచేసింది

నవంబర్ 17 వ తేదీనుంచి ఈ శిక్షణ ప్రారంభమౌతుంది ఈ శిక్షణ బచ్చికంగా గరపబడుతుంది

పార్లమెంటు సభ్యులు, పార్లమెంటు సమావేశం అయిపోయిన తర్వాతకూడా, జాతీయ రైఫిల్ రక్షణ సంఘం బ్రాంచిలలో రైఫిల్ శిక్షణ పొందవచ్చును.

కాశ్మీర్‌లో పౌర రక్షణ సమితులు

రాష్ట్రంలోని ప్రతి పట్వారీలోను పౌర రక్షణ సమితులు ఏర్పాటవుతాయని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీగులాం మహమ్మద్ నిన్న శ్రీనగర్‌లో ప్రకటించారు వీటితోబాటు, తాలూకా, జిల్లా స్థాయిలలోనూ ప్రతి పెద్ద పట్టణంలోనూ కూడా ఈ పౌర రక్షణ సంఘాలు ఏర్పాటవుతాయని ఆయన చెప్పారు

ప్రభుత్వానికి ముస్లింల అండ

మధ్యప్రదేశ్ మాజీ ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ ఎస్ ఎం.హసన్ నిన్న నాగపూర్‌లో ఒక ప్రకటన చేస్తూ చైనా దురాక్రమణదారులను గెంటివేయడానికి భారతదేశంలోని అయిదు కోట్ల మంది ముస్లింలు నెహ్రూ ప్రభుత్వానికి అండగా నిలిచి వున్నారని తెలియజేశారు.

మాతృభూమిపై కుచ్చితమైన చైనా దురాక్రమణ ప్రతిఘటనలో అయిదు కోట్ల మంది భారతముస్లింలు నెహ్రూ ప్రభుత్వానికి అండగా ఐక్యంతో నిలబడి వున్నారని పాకిస్తాన్ తెలుసుకోవాలని డాక్టర్ హసన్ తన ప్రకటనలో తెలియజేశారు.

"ఆపాయపరిస్థితిలో ప్రభుత్వాన్ని మన మంతా బలపరచాలని ఇస్లాంమతం బోధిస్తున్నది. పొరుగు రాజ్యాలతో శాంతియుత సహజీవన విధానాన్ని అవలంబించే మన ప్రభుత్వాన్ని బలపరచడం మన కర్తవ్యం. చైనాలోని లక్షలాది ముస్లింలపట్ల అక్కడి ప్రభుత్వం అవలంబించే విధానం మనకిందుల్లు తెలియచేసింది" అని డాక్టర్ హసన్ తన ప్రకటనలో వివరించారు

విమానాల సరఫరాపై అమెరికా విదేశాంగశాఖ ప్రకటన

వాషింగ్టన్, నవంబర్ 16 — భారత విమానాలు అమ్మ వలసిందిగా భారతదేశం నుంచి అమెరికాకు విజ్ఞప్తి చేరిందనీ, ఈ సమస్య పరిశీలనలో వున్నదనీ, తటస్థంగా తిరిగి ఢిల్లీ ప్రత్యేకించి మరొక విజ్ఞప్తి చేయకపోగా జరుగలేదని విదేశాంగశాఖ ప్రతినిధి తెలియజేశారు

అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చైనా దురాక్రమణదారులను ఎదుర్కొనడానికి తమ రక్షణ బలాలను పటిష్ఠం చేసికొనడానికి భారతదేశానికి [illegible] విమానాలను సరఫరా చేయవలసిందిగా [illegible] చేసిన విజ్ఞప్తికి వాషింగ్టన్ [illegible] అన్నదని చెప్పారు

[illegible] సరఫరా విషయమై [illegible] జరుగుతున్నవని. [illegible] భారతదేశం నుంచి తిరిగి ప్రత్యేకమైన [illegible] "ఫ్రాన్సువా" వారి భారతదేశం నుంచి చేరలేదు [illegible] భాగాలను భారతితో పరిశీలించగలమని ఆయన జోడించారు

"వస్త్రాల ధరలు పెంచితే, తీవ్రచర్యలు"

—లోకసభలో మంత్రి శ్రీ షా హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 16—

వస్త్రాల అమ్మకం ధరలను పెంచడానికి బాధ్యులని నిరూపించే ఖచ్చితమైన ఉదంతాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే, అందుకు కారకులైనవారిపై కఠిన చర్యలు గైకొనగలమని అంతర్జాతీయ వాణిజ్య శాఖామంత్రి శ్రీ మనుభాయ్ షా నేడు లోకసభలో చెప్పారు.

వస్త్ర విక్రయ ధరలను అదుపు చేయడం విషయమై వచ్చిన అనేక ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ పై విధంగా చెప్పారు

ప్రభుత్వం ఇంతవరకు తీసుకున్న చర్యలనుకూడా శ్రీ మనూభాయ్ షా వివరించారు

వస్త్ర ఉత్పత్తి పరిశ్రమదారులు, వర్తకులు వస్త్రాల ధరలను పెంచడాన్ని నిరోధించ గలమని ప్రభుత్వానికి హామీ ఇచ్చారని, అయినా, ఇందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకొనడం జరుగుతుందని కూడా శ్రీ షా చెప్పారు.

తంబళ్ళపల్లి గ్రామంలో కొట్లాట: 37 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 16—వరంగల్ జిల్లా, తంబళ్ళపల్లి గ్రామంలో రక్షణ నిధి సేకరణ సందర్భంలో గ్రామ పెద్దలు విరాళాల జాబితా రూపొందిస్తున్నారని, అయితే కమ్యూనిస్టులని చెప్పబడే కొందరు యిందుకు వ్యతిరేకించారని, ఈ సంఘటన యిరువర్గాల మధ్య వాగ్వివాదంకు దారితీసి, చివరకు కొట్లాటగా మారిందని తెలియవచ్చింది.

ఈ కొట్లాటలో దాదాపు ఎనిమిది మందికి తీవ్రంగా గాయాలు తగిలాయి వారిని ఆసుపత్రిలో చేర్చారని తెలుస్తున్నది.

37 మందిని పోలీసులు అరెస్టు చేశారు కేసును దర్యాప్తు చేస్తున్నారు

"చైనా దుండగీడుల తరిమివేత తథ్యం"

అంతిమ విజయం ఇండియాదేనని బొంబాయి సభలో శ్రీ చవాన్ ఉద్ఘాటన

బొంబాయి, నవంబర్ 16—

చైనా దురాక్రమణదారులను తరిమివేయడం తథ్యమని, అంతిమ విజయం ఇండియాదేనని, అయితే ఈ పోరాటం చాలాకాలం జరుగుతుందని రక్షణమంత్రిగా నియమించబడిన శ్రీ వై బి చవాన్ నిన్న ఇక్కడ చెప్పారు

కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ చైనా "నీతి నిజాయితీ లేని శత్రువని" దాని కి పోరాటంలో అనేక సంవత్సరాల అనుభవం కలదని ఆయన అన్నారు

తాము చరిత్రను తప్పుగా అవగాహన చేసుకొన్నామని, ఇండియా శాంతి కాముకత్వాన్ని దాని బలహీనతగా భావించడం పొరపాటని చైనా గుర్తించక తప్పదని ఆయన ఉద్ఘాటించారు

సమరంలో ఆశక్తివల్ల గాక వివేకం ద్వారా ఇండియా శాంతి కాముక దేశంగా మారిందని శ్రీ చవాన్ అన్నారు. ఇండియాలో గొప్ప ఋషులు, శాంతిప్రియులు ఆవిర్భవించారని ఆయన అన్నారు అంతేగాక గొప్పవీరులకుకూడా ఇండియా జన్మస్థానమన్న విషయాన్ని మరువరాదని ఆయన ఉద్ఘాటించారు

ఆయన ఇంకా ఇలా అన్నారు

"చైనా ప్రజలపై నాకు ద్వేషంలేదు దురాక్రమణదారులపై పోరాటంలో ఇండియా శక్తిసామర్థ్యాలను చైనాపోరపాటుగాఅంచనా వేసింది తుది పోరాటంలోనైనా అంతిమ విజయం ఇండియాదేనన్న విషయాన్ని చైనా గుర్తించక తప్పదు"

దురాక్రమణదారులను తరిమికొట్టడానికి దేశమంతా ఒక్క త్రాటిపై నిలబడినందుకు హర్షంనిస్తూ శ్రీ చవాన్ ఇలా అన్నారు

"దేశంలో ఈనాడు వున్న సమైక్యం 1942 (క్విట్ ఇండియా) ఉద్యమం సందర్భంలో కూడా కానరాలేదు

"భారత ప్రజలలో కానవచ్చిన ఈ సమైక్యం ఈ పోరాటంలో ఇండియాదే అంతిమ విజయం అన్న దానికి నిదర్శనం"

బహిరంగసభలో శ్రీ చవాన్ ప్రసంగించడానికి ముందు, అనేకమంది ఆయనకు పూలమాలలు సమర్పించారు ఒక మహిళ జాతీయ రక్షణ నిధికి ఒక బంగారు గొలుసు విరాళంగా ఇచ్చారు

అంతకు ముందు ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ నాథ్‌పాయ్ మాట్లాడుతూ కొంతకాలంక్రితం ప్రభుత్వంపై సమ్మెచేసిన కార్మికులు నేడు ప్రభుత్వాన్ని బలపరచడం గమనించవగ్గ విషయమని అన్నారు

చైనా దురాక్రమణదారులను తరిమివేయడానికి ప్రభుత్వం తీసుకొనే రక్షణచర్యలన్నింటినీ కేంద్రప్రభుత్వోద్యోగులు బలపరతగలరని ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానించింది

శ్రీ కృష్ణమీనన్ అభినందన సందేశం

రక్షణ మంత్రిగా నియమితులైన శ్రీ యశ్వంతరావు బల్వంతరాయ్ చవాన్‌ను అభినందిస్తూ శ్రీ వి కె కృష్ణమీనన్ నిన్న ఒక సందేశం పంపారు

శ్రీ మీనన్ తన టెలిగ్రాంలో ఇలా పేర్కొన్నారు

"మీకు నా గౌరవపూర్వకమైన అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను మీ ప్రతిభావంతమైన ప్రజ్ఞా విశేషాలు, ధైర్య సాహసాలు ఈ క్లిష్ట పరిస్థితులలో దేశానికి ఉపయోగపడగలవని ఆశిస్తున్నాను ఒక పౌరుడుగా మీరు కోరినప్పుడు నా సేవలను అందజేయడానికి నేను సదా సంసిద్ధుడను."

శ్రీ చవాన్ అధ్యక్షతన మహారాష్ట్ర మంత్రివర్గం తుది సమావేశం

కేంద్ర రక్షణ మంత్రిగా నియమితులైన శ్రీ చవాన్ నిన్న ఉదయం మహారాష్ట్ర మంత్రివర్గ సమావేశానికి తుది సారిగా అధ్యక్షత వహించారు

ఈ సమావేశానికి ఒక నిర్ణీతమైన ఎజెండా లేదుకాని శ్రీ చవాన్ వీడ్కోలు ప్రసంగం చేశారని తెలియవచ్చింది

ఈ నెల 12 వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో తన వారసుని నిర్ణయించే బాధ్యతను శ్రీ చవాన్ కు అప్పగించారు అయితే దాన్ని గురించి నిన్నటి సమావేశంలో [illegible] సమావేశం నిరర్థకమైనట్టు కన్పిస్తున్నది

19 వ తేదీన మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నిక

కొత్త నాయకుని ఎన్నికొనడానికి మహారాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్-పార్టీ ఈ నెల 19 వ తేదీన సమావేశ మవుతుంది ఆసమావేశంలో తన వారసుని గురించి శ్రీ చవాన్ సూచింపగలరని తెలుస్తున్నది

శ్రీ చవాన్ నియామకంపై గార్డియన్ వ్యాఖ్య

ఇండియా కొత్త రక్షణ మంత్రిగా శ్రీ చవాన్ నియామకాన్ని "గార్డియన్" పత్రిక ప్రముఖంగా ప్రచురించింది

విజయవాడ ప్రభుత్వ కళాశాల విద్యార్థి నిరశనదీక్ష

విజయవాడ, నవంబర్ 16 — స్థానిక ప్రభుత్వ కళాశాలలో జి ప్రేమసాగర్ అనే విద్యార్థి నేటి ఉదయం నుంచి నిరాహార దీక్ష పూనారు

ఈ విద్యా సంవత్సరానికి క్యాలండర్ ఫీజు కింద ప్రతి విద్యార్థివద్ద ఒక రూపాయి వంతున మొత్తం 1300 రూపాయలవసూలు చేశారు క్యాలెండర్లుమాత్రం జనవరిలో లభిస్తాయట జనవరిలో ఇచ్చిన క్యాలెండర్లు ఈ ఏడాది విద్యార్థులకు ఉపయోగపడవుకాన, ఆ వైకాన్ని జాతీయ రక్షణ నిధికి పంపమని ప్రిన్సిపాల్ కు సూచించారు

అయితే, ప్రిన్సిపాల్ అందుకు అంగీకరించని కారణంగా ఈ విద్యార్థి నిరశన దీక్షను పూనినట్టు విద్యార్థివర్గపువారు అంటున్నారు.

ఈ విషయంలో విద్యార్థులు సంతకాల సేకరణ ప్రారంభించారు

భారత అంతర్జాతీయ అధ్యయన సంస్థకు రాక్‌ఫెల్లర్ గ్రాంటు ప్రకటన

న్యూయార్క్, నవంబర్ 16 —న్యూఢిల్లీలోని భారత అంతర్జాతీయ అధ్యయన సంస్థకు రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ 7,50,000 రూపాయలు గ్రాంటుగా యిస్తున్నట్టుప్రకటించింది ఈ అధ్యయన సంస్థలో ఆసియా లైబ్రరి అభివృద్ధికి పై గ్రాంటును అయిదు సంవత్సరాలలో వినియోగిస్తారు

భారత అంతర్జాతీయ కేంద్రానికి కూడా 50 వేల రూపాయల గ్రాంటుగా యిచ్చింది

అంతర్జాతీయ మార్పిడి కార్యక్రమాలకు వినియోగించేందుకు జాయింటు డైరెక్టరు డాక్టరు బి కృష్ణస్వామికి 20 వేల రూపాయల గ్రాంటుగా కూడా యిచ్చారు

నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణ

వినియోగదారుల సంఘాలు నెలకొల్పాలని శ్రీ శ్రీమన్నారాయణ్ ప్రకటన

బొంబాయి, నవంబర్ 16 — పట్టణ ప్రాంతాలలోని గాంధి స్మారక నిధికి చెందిన కార్యకర్తలు నిత్యావసర వస్తువుల ధరలను స్థిరీకరించేందుకు ఉపయుక్తమైన వినియోగదారుల సహకార సంఘాలను ఏర్పాటుచేయడానికి తమ్మీషిని కేంద్రీకరించాలని ప్రణాళికా సంఘం సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ్ నిన్నయిక్కడ చెప్పారు

ఆహారపదార్థాలు, వస్త్రాలు, పంచదార, ఔషధాలు మున్నగు నిత్యావసరవస్తువుల ధరలను నిర్ణీకరించడానికిగాను దేశవ్యాప్తంగా 200 దోకు విక్రయ వినియోగదారుల స్టోర్సులను, 50 వేలకుపైగా జనాభావున్న పట్టణాలలో 4 వేల ప్రాథమిక శాఖలను నెలకొల్పాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని గాంధి స్మారక నిధి సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ శ్రీమన్నారాయణ్ వివరించారు.

దోకు వినియోగదారుల స్టోర్సుకు లక్ష రూపాయల పెట్టుబడిని, రెండు లక్షల రూపాయల మేరకు అప్పుగా యిచ్చే ఏర్పాట్లు చేయబడగలవని కూడా ఆయన అన్నారు.

గోదాము నిర్మాణం, యితర వ్యయాలకు కూడా ఇలోధిక సహాయం అందజేయబడగలవని గూడా ఆయన చెప్పారు

కీన్యా ప్రజల వితరణ

జాతీయ రక్షణ నిధికి 36,500 పౌన్ల విరాళం

న్యూఢిల్లీ, నవంబర్ 16—కీన్యాలోని భారత సహాయ సంఘం రక్షణ నిధికి పంపిన 36,500 స్టెర్లింగుల చెక్కును ప్రధాని నెహ్రూకు నిన్న స్వీకరించారు ఇంతవరకు జాతీయ రక్షణ నిధికి విదేశాల నుంచి వచ్చిన పెద్ద మొత్తాలలో ఇదొకటి

జెనీవాలోని భారతీయ సంఘం 50 వేల స్విస్ ఫ్రాంకులను రక్షణ నిధికి ప్రధాని నెహ్రూకు పంపింది

బ్రిటిష్ కొలంబియా, వ్యాంకోవర్, కెనడా యూనివర్శిటీలలోని భారతీయ విద్యార్థులు తాము సేకరించిన 670 డాలర్ల విరాళాన్ని రక్షణ నిధికి పంపారు

ఆత్యయిక పరిస్థితిలో పత్రికల పాత్ర

హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 16— వార్తా పత్రికలు, వ్యాస రచయితలు తమ అభిప్రాయాలను ప్రకటించడంలో ఆత్మనిగ్రహాన్ని చూపి, ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో ప్రభుత్వాన్ని పూర్తిగా బలపరచాలని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి విజ్ఞప్తి చేశారు

పత్రికా స్వాతంత్ర్యంపట్ల తనకు పూర్తి విశ్వాసం కలదని, విమర్శనలను తాను ఆహ్వానిస్తానని ఆయన అన్నారు కాని పూర్తి మార్పు వచ్చిన పరిస్థితిలో మరొక విధానాన్ని అవలంబించడం అవసరమని వార్తా పత్రికలు పరిస్థితులకు అనుగుణంగా తమ విధానాలను మార్చుకోవాలని ఆయన చెప్పారు

నిన్న ఇక్కడ "ఇండియన్ న్యూస్ అండ్ ఫీచర్స్ ఎలియన్స్" సంస్థ మూడవ వార్షికోత్సవ సందర్భంలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు

ప్రారంభంలో ఐ ఎన్.ఎఫ్ ఎ ముఖ్య సంపాదకులు శ్రీ దిధాదాస్ హోం మంత్రికి స్వాగతం చెబుతూ, రక్షణ నిధికి 1001 రూపాయలు విరాళం ఇచ్చారు. ఆ మొత్తం కాక ఆత్యయిక పరిస్థితి అంతమయ్యేవరకు [illegible] ఇవ్వగలమని సంస్థ నిబంధి ప్రకటించింది

గుజరాత్‌లో సైనికుల పిల్లలకు ఉచిత విద్యాబోధన

రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులుజారీ

అహమ్మదాబాద్ నవంబర్ 16— సైన్యంలో జేరే సైనికుల, నాన్‌కమిషన్ అధికారుల పిల్లలకు వైద్య, వ్యవసాయ ఇంజినీరింగ్ సంస్థలలో విద్యాభ్యాసంతోపాటు అన్ని స్థాయిలలోని ఉచిత విద్యాబోధన సదుపాయం కల్గించుటకు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది ఈ సదుపాయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచి అమలులోకి వస్తుంది

ప్రభుత్వేతర పాఠశాలలోని సైనికుల పిల్లలకు ఉచిత విద్యాబోధన గురించే పాఠశాలలకు ప్రభుత్వం ఆ మేరకు గ్రాంటులను మంజూరు చేస్తుంది

బీహార్ రాష్ట్రంలో వలంటీరు దళాల ఏర్పాటు

ప్రజాసోషలిస్టుపార్టీ నిర్ణయం

పాట్నా, నవంబర్ 16 — సంఘ వ్యతిరేక విధ్వంసకర శక్తులను, అధిక లాభాపేక్ష పరులను ఒక కంట కనిపెట్టి వుండడానికి గాను అన్ని స్థాయిలలోను అప్రమత్తతతో వ్యవహరించే వాలంటీరు దళాలను ఏర్పాటు చేయాలని బీహార్ రాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం నిర్ణయించింది

ఆత్యయిక పరిస్థితులలో పార్టీకి సారథ్యం వహించేందుకు రాష్ట్ర పార్టీ చైర్మన్ శ్రీ బసవన్ సింగ్ అధ్యక్షతన ఏడుగురు సభ్యులతో ఆత్యయిక సలహా సంఘాన్ని నియమించారు

మద్రాసు కార్పొరేషన్ మేయర్ ఎన్నిక వాయిదా

మద్రాసు, నవంబర్ 16 — మద్రాసు కార్పొరేషన్‌కు 1962-63 వ సంవత్సరానికి నిన్న జరగవలసిన మేయర్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నిక వాయిదా పడింది

మేయర్, డిప్యూటీ మేయర్‌లను ఎన్నుకొనడానికి కార్పొరేషన్ సమావేశం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది, అయితే ఈ ఎన్నికలను నిలుపుచేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డరులను మేయర్ పదవికి తర్వాత ఎట్టి కార్యక్రమాలను నిర్వహించకుండా కార్పొరేషన్ సమావేశం వాయిదా పడింది

"ప్రోగించుడు కదనభేరి! పూరించుడు రణకాహళి! సాగించుడు విజయసిద్ధివరకు దీర్ఘసమరయాత్ర!"

పెల్లుబికిన ధర్మావేశంతో ఆంధ్ర ప్రజల ధన కనక విరాళ వర్షం

శ్రీకాకుళం, నవంబర్ 16—చీపురుపల్లి పంచాయతి సమితి ఏరియా జాతీయ రక్షణ నిధి సంఘం శ్రీ యస్ కె. సర్వోగి అధ్యక్షులుగాను, శ్రీ కొల్లి నరసింహ నాయుడు ఉపాధ్యక్షులుగాను, శ్రీ టి ఎ. రామతుంద్రరాజు కార్యదర్శిగాను, కోశాధికారిగా డాక్టరు యం. కామేశ్వరరావుగార్లతో ఏర్పడింది.

ఈ సంఘాన్ని తహసిల్దార్ శ్రీ కొవ్వలి సూర్యనారాయణ సహకారంతో ఏర్పాటు చేశారు

జాతీయ రక్షణ నిధికి పెద్ద మొత్తాన్ని నాటకాల ప్రదర్శన ద్వారా సేకరించాలని తీర్మానించారు.

జాతీయ రక్షణ నిధి సంఘం అధ్యక్షులు శ్రీ యస్ కె. సర్వోగి అయిదు వందల రూపాయలు రక్షణ నిధికి విరాళంగా యిచ్చారు చీపురుపల్లిలోని గనుల యజమానుల సంఘం తలా 116 రూపాయలు విరాళంగా సేకరించారు.

శ్రీకాకుళం జిల్లాలో 23 లక్షల రక్షణనిధి ప్రత్యేకీకరణకు నిర్ణయం

జాతీయ రక్షణ నిధి సంఘం జిల్లాకలెక్టర్ శ్రీ వి నారాయణరావు అధ్యక్షతన ఏర్పడింది.

రక్షణనిధి సంఘంలో శ్రీయుతులు టి. హైమవతి, జి సూర్యకాంతమ్మ, శ్రీయుతులు యల్. యల్ దాస్, టి. రాఘవదాస్, బి రాజగోపాలరావు, ఎ. హనుమంతరావు, పి వి. రమణయ్య, చంద్ర చూడామణిదేవ్, డాక్టర్ జోగారావు పి. హెచ్ అచ్యుతరావు, కోటయ్య రెడ్డి, కలెక్టరు పర్మనల్ అసిస్టెంటు, శ్రీకాకుళం పెక్కులి పార్వతీపురం డివిజనల్ అధికారులు, శ్రీకాకుళం పోస్టాఫీసుకి ఏజెంటు సభ్యులుగా వుంటారు

జిల్లాలోని 23 లక్షల జనాభా నుంచి తలా రూపాయ వంతున రక్షణ నిధికి విరాళం సేకరించాలని ఈ సంఘం తీర్మానించింది.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ బెండి కూర్మన్న అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం చైనా దురాక్రమణను ఖండిస్తూ తీర్మానించారు

శ్రీకాకుళంజిల్లా ప్రజలు విరివిగా బంగారాన్ని ధనాన్ని, యివ్వాలని రక్తదానం చేయాలని, జాతీయ వాలంటీర్ రైఫిల్స్‌లో యువకులు జేరాలని విజ్ఞప్తి చేశారు

హోమ్‌గార్డు, ప్రాంతీయ సైన్యంలో [illegible] యువకులుజేరి దేశ రక్షణకు [illegible] చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.

తిరుపతిలో రక్షణ సంఘం ఏర్పాటు

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ శ్రీయస్ గోవిందరాజులునాయుడు అధ్యక్షతన యిక్కడ రక్షణ నిధి సేకరణ సంఘం ఏర్పడింది

చవుకగా వినియోగ వస్తువుల విక్రయానికి పట్టణంలో పలుచోట్ల సహకార స్టోర్సు శాఖలను ఏర్పాటు చేయగలమని తిరుపతి దేవస్థానం నిర్వాహణోద్యోగి దేవస్థానం సహకార స్టోర్సు అధ్యక్షులు శ్రీ సి. అన్నారావుగారు తెలియ జేశారు.

పట్టణంలో ప్రతి ముఖ్య కూడలి కేంద్రాలలోను రోజూ ఉదయం సాయంత్రం వినియోగ వస్తువుల ధరపటలు ప్రకటించేందుకు లౌడ్‌స్పీకర్సు నెలకొల్పగలమని మునిసిపల్ చైర్మన్ శ్రీ పి. యస్. గురవారెడ్డి ప్రకటించారు.

విశాఖపట్టణం జిల్లా శృంగవరపుకోట యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బొండా వెంకటరమణ ఒక తులం బంగారం, వెయ్యి పి సి. ల రక్తాన్ని దానం చేశారు.

శ్రీ నాథు అప్పల నరసయ్య ఒక తులం బంగారం, శ్రీ రెడ్డి బావిరాజు అర తులం బంగారు పతకం, శ్రీయుతులు మణినాయర్, చంద్రసాయర్ నూరు రూపాయలు శ్రీ పి సూర్యనారాయణరావు సీతారామస్వామి బ్రదర్స్ నూరు రూపాయలు అందజేశారు

యువజన కాంగ్రెసు సభ్యులు శ్రీ జాగర్లపుడి సింహాచలం ఒక రేడియో సెట్టు బహూకరించడానికి నిర్ణయించారు

ఆలమూరు కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంకి

ఆలమూరు కో-ఆపరేటివ్ రూరల్‌బ్యాంకి లిమిటెడ్ డైరెక్టర్లు మందరి 200 రూపాయలు పంపడానికి నిర్ణయించింది.

స్వస్తిక బుక్ డిపో

రాజమండ్రి స్వస్తిక్ బుక్‌డిపో,స్వస్తిక్ ప్రెస్ సిబ్బంది 116 రూపాయలు పంపారు

ఎస్ ఎస్, ఎల్ సి పరీక్షలో సోషల్ స్టడీస్‌లో ఫస్టు మార్కు వచ్చిన విద్యార్థికి ప్రతి ఏటా నూరు రూపాయలు విలువగల నేషనల్ డిఫెన్స్ స్ట్రైక్‌బాండ్ బహూకరించడానికి కూడా నిర్ణయించారు

కోట నందూరులో విరాళం

కోట నందూరులో జాతీయ రక్షణ నిధికి సేకరణ సంఘం వారు గ్రామంలో 368 రూపాయల విరాళం సేకరించారు.

మీనవిల్లూరు సహకార సంఘం

ది మీనవిల్లూరు విశాల సహకార సంఘం అధ్యక్షులు శ్రీ పి బావిరాజు తమ బంగారు పుంగరం సమర్పించి రక్తదానం చేయడానికి సంసిద్ధత తెలియజేశారు.

సహకార సంఘం సామూదాయక ప్రయోజన నిధి నుంచి 58 రూపాయలు విరాళం ప్రకటించారు.

చైనా దురాక్రమణకు నిరసనగా నవంబరు 13 వ తేదీన సికింద్రాబాద్ పౌరులు జరిపిన బ్రహ్మాండమైన ప్రదర్శనం

ఈతకోట పంచాయతీ

తూర్పు గోదావరి జిల్లా ఈతకోట పంచాయతీ 1116 రూపాయలు పంపడానికి తీర్మానించింది.

తుని కార్మికుల విరాళం

తుని జిల్లా కార్మిక సంఘం 200 రూపాయలు, సినిమా వర్కర్స్ యూనియన్ నిబ్బంది 25 రూపాయలు సమర్పించారు.

మహిళా కాంగ్రెసు నిర్ణయం

ప్రదేశ్ కాంగ్రెసు సంఘం మహిళా విభాగం ఇటీవల హైదరాబాద్‌లో సమావేశమై జాతీయ రక్షణ నిధికి 25 వేల రూపాయలు సేకరించడానికి నిర్ణయించింది.

నారాయణపేట సమితి

[illegible] ఉద్యోగులు

ఎల్లారెడ్డి జిల్లా నారాయణపేట సమితి అధ్యక్షులు నూరు రూపాయలు, నారాయణపేట సమితి సిబ్బంది 149 రూపాయలు, వడగపల్లి గ్రామ పంచాయతీ నూరు రూపాయలు, శ్రీ గంజి మల్లయ్య అయిదు రూపాయలు నిధికి సమర్పించారు.

గొడవర్రు హైస్కూల్

కృష్ణా జిల్లా గొడవర్రు హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది 73 రూపాయిలు 75 పైసలు, విద్యార్థులు 61 రూపాయల 40 పైసలు మొత్తం 240 రూపాయలు 15 పైసలు పంపారు.

హనుమాన్ జంక్షన్

కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌లో అఖిల పక్ష కమిటీవారు 600 రూపాయలు పంపారు. మరొక 700 రూపాయలకు వాగ్దానాలు వచ్చాయి.

జాపులపాడు జంక్షన్ పంచాయతీవారు 500 రూపాయలు పంపడానికి తీర్మానించారు, గ్రామ సహకార సంఘంవారు 116 రూపాయలు యివ్వడానికి నిశ్చయించారు.

శ్రీ విజయవాడ క్లాత్ డయర్స్, ప్రింటర్స్ అసోసియేషన్

శ్రీ విజయవాడ క్లాత్ డయర్స్, ప్రింటర్స్ అసోసియేషన్‌వారు సభ్యులనుంచి అసోసియేషన్ ఫండునుంచి, సేకరించిన విరాళాలలో మొత్తం 285 రూపాయల 27 పైసలు పంపారు.

కొత్తవెలంపేట

బెందపూడి పంచాయతీ సమితిలోని కొత్తవెలంపేట ఏకోపాధ్యాయ పాఠశాల విద్యార్థులు 2 రూపాయల 50 పైసలు పంపారు.

అవనిగడ్డ

కృష్ణా జిల్లా అవనిగడ్డ పరిషత్ హయ్యర్ సెకండరీ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు 270 రూపాయల 43 నయాపైసలు అందజేశారు.

నాగార్జునసాగర్ డామ్ పౌర సంబంధాల శాఖ విరాళం

నాగార్జునసాగర్ డామ్ పౌర సంబంధాల శాఖ అధికారి, ఆయన నిబ్బంది రక్షణ నిధికి ఆత్యయిక పరిస్థితి కొనసాగినంత కాలం ప్రతి నెల ఒకరోజు జీతం విరాళంగా యివ్వాలని నిశ్చయించారు

డామ్‌వద్ద పనిచేయు లోయర్ డివిజన్ గుమస్తా శ్రీ ఎన్. అయ్యన్నారావు ప్రతి నెల పది రూపాయలు విరాళంగా ఇవ్వగలమని వాగ్దానం చేశారు.

విజయవాడ

విజయవాడ కలవడిపోల ఉద్యోగుల సంఘం 116 రూపాయల చెక్కును పంపారు గుణదల ఆల్. సి. ఎం. ప్రెయినింగ్ స్కూలు మేనేజిమెంటు నిబ్బంది నెహ్రూ జన్మ దినోత్సవం సందర్భంగా ఖర్చు పెట్టదలచుకొన్న 116 రూపాయల మొత్తాన్ని శ్రీ [illegible] రాజు ద్వారా [illegible] సమర్పించారు.

బిషప్ గారిచే గర్ల్స్ మేనేజర్, నిబ్బంది, విద్యార్థులు శ్రీ జి. ఎన్. రాజు ద్వారా 320 రూపాయలు అందజేశారు.

తిరువళ్ళువార్ తమిళ పాఠశాల విద్యార్థులు నిబ్బంది 116 రూపాయలు అందజేశారు.

డాక్టర్ కె. ఎస్. సాంబశివరావు 116 రూపాయలు, శ్రీమతి కొమ్మూరి అరుంధతమ్మ 25 రూపాయలు నిధికి విరాళంగా యిచ్చారు.

దక్షిణ రైల్వే సి. టి ఎక్స్. ఆర్. నిబ్బంది (విజయవాడ) ఒకరోజు జీతం మొత్తం 1214 రూపాయలు పంపారు.

ప్రముఖ వ్యాపారి శ్రీ బి. శేషగిరిరావు, బి. శేషగిరిరావు అండ్ సన్స్ తరుపున జాతీయ రక్షణ నిధికి శ్రీ బి. రామకృష్ణ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి 5116 రూపాయిలు సమర్పించారు. నిబ్బంది తరుపున జనరల్ మేనేజర్ శ్రీ తోట సత్యనారాయణరావు 1116 రూపాయలు డ్రాఫ్ట్ రూపంలో అందజేశారు.

శ్రీమతి కళ్యాణి చక్రవర్తి, శ్రీమతి సుశీలాదేవి గారలు విజయవాడలో మహిళల వద్ద 1160 రూపాయలు వసూలు చేసి పంపారు.

విశాఖపట్నం

స్థానిక మునిసిపల్ స్టేడియంలో 11 వ తేదీన బ్రహ్మాండమైన బహిరంగ సభ జరిగింది. శాసన సభ్యులు శ్రీ ఎ వి. భానోజీరావు అధ్యక్షత వహించారు. జాతీయ రక్షణ నిధికి విరివిగా విరాళాలు యివ్వాలని పలువురు ప్రముఖులు ప్రసంగించారు, హరిజన బాలిక తెచ్చిన శ్రీ నెహ్రూ పటం వేలం వేయగా 20 రూపాయలు వచ్చినవి. సభలో 850 రూపాయలు, అరు బంగారు ఉంగరాలు రక్షణ నిధికి విరాళం ఇచ్చారు.

జాతీయ రక్షణ నిధికి కలెక్టరు ద్వారా ఈ దిగువవారు విరాళాలు పంపారు.

కాలెక్సు సూపర్‌వైజరీ నిబ్బంది నాలుగు వేల రూపాయలు. శ్రీ వి ఎన్. కృష్ణారావు (కంట్రాక్టరు) 1116 రూపాయలు, డాక్టర్ పి. ఎన్. రాజు (విజయనగరం) అయిదు వందల రూపాయలు, రిటైర్డు సెంపెనీ 385 రూపాయలు, చోడవరం న్యాయవాదుల సంఘం 50 రూపాయలు, శృంగవరపుకోట తహశీల్దారు, కార్యాలయ నిబ్బంది 186 రూపాయలు, శ్రీ జి రామలింగం స్వామి (విజయనగరం) నూరురూపాయలు, శ్రీ వి పి. రామానాదం (విశాఖపట్నం) అయిదురూపాయలు, శ్రీ కె సుబ్బారావు, స్పెషల్ ప్రజారోగ్యశాఖ నిబ్బంది (విశాఖపట్నం) 126 రూపాయల 89 నయాపైసలు, పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంటు (అవినీతి నిరోధకశాఖ) నిబ్బంది 230 రూపాయలు, విజయనగరం కో ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు నిబ్బంది 153 రూపాయలు, శ్రీ పునర్ల రంగారావు (చోడవరం) నాలుగు బంగారు గాజులు, విశాఖపట్నం మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ 1037 రూపాయల, 25 నయాపైసలు. నర్సీపట్నం తహశీల్దార్, కార్యాలయ నిబ్బంది 184 రూపాయలు, కలిగొట్ల గ్రామ మునసబు శ్రీ బొడ్డుకోటివల్లి స్వామినాయుడు ఒక సంవత్సరం జీతం విశాఖపట్నం పూర్ణాథియేటర్ యజమానులు 392 రూపాయల 12 నయాపైసలు, థియేటర్ నిబ్బంది 36 రూపాయల 35 నయాపైసలు విరాళం ఇచ్చారు.

చోడవరం

చోడవరం ప్రేమసమాజం గౌరవ కార్యదర్శి డాక్టరు రామేశ్వపు వెంకయ్య రక్షణ నిధికి 25 రూపాయలు విరాళం పంపారు.

చిలకలూరిపేట

చిలకలూరిపేట నాదస్వర విద్యా గురువులు కులపతి జనాబ్‌షేక్ ఆధ్వర్యంలో అత్యయిక పరిస్థితి అంతమయ్యే వరకు గౌరవ వేతనంలో పదవవంతు [illegible] యివ్వడానికి నిశ్చయించారు.

పంచాయతీబోర్డు 25 పరిధి [illegible] యలు. శ్రీ మురికిపూడి [illegible] 50 రూపాయలు, శ్రీ మేకపోతు [illegible] పది రూపాయలు, శ్రీ గుర్రంటి [illegible] పది రూపాయలు, శ్రీ దారా మస్తాన్ శ్రీ అంబటి అంజనేయులు చెరొక రూపాయి. యస్. పి. యస్. ఎలిమెంటరీ స్కూలు విద్యార్థులు అయిదు రూపాయలు విరాళం ఇచ్చారు.

పెక్కులి

పెక్కులి కో-ఆపరేటివ్ సొసైటీస్ డిప్యూటి రిజిస్ట్రారు, కార్యాలయ నిబ్బంది ఒకరోజు వేతనం నూరు రూపాయలు జాతీయ రక్షణ నిధికి విరాళం ఇచ్చారు.

తాడిపత్రి

తాడిపత్రి పట్టణ ప్రాథమికోపాధ్యాయుల 190 రూపాయలు, ఉపాధ్యాయ సెంటర్ విధి నుంచి 58 రూపాయలు మొత్తం 248 రూపాయలు నిధికి పంపారు.

బైపల్లి విద్యార్థులు

బైపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి 8 రూపాయల 17 పైసలు పంపారు.

సర్వకోట సమితి

శ్రీకాకుళంజిల్లా సర్వకోట పంచాయతీ సమితి సభ్యులు నూరు రూపాయలు, సమితి నిబ్బంది 250 రూపాయలు, సమితి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు 430 రూపాయలు పంపారు.

అనకాపల్లి

అనకాపల్లి పౌర జాతీయ రక్షణ సమితి వారు 9166 రూపాయల విలువగల బంగారాన్ని 5257 రూపాయల 85 నయాపైసల నగదును ఇంతవరకు వసూలు చేశారు. 13268 రూపాయలకు వాగ్దానాలు వచ్చాయి.

రాజమండ్రి

రాజమండ్రిలోని జగిరపు సన్యాసిరావు కూపిబుల్ వర్క్సువారు 101 రూపాయలు విరాళ మిచ్చారు.

కొల్లూరు

గుంటూరుజిల్లా కొల్లూరు జిల్లా పరిషత్తు సీనియర్ బేసిక్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మొదటి దఫాగా 27 రూపాయలు పంపారు.

బాపట్ల

బాపట్ల తాలూకా తహసిల్దార్, వారి నిబ్బంది కలిసి 102 రూపాయలు పంపారు. పొన్నూరు డిప్యూటి తహసీల్దార్, వారి నిబ్బంది 25 రూపాయలు పంపారు.

బాపట్ల కో-ఆపరేటివ్ డిప్యూటి రిజిస్ట్రార్, వారి నిబ్బంది 500 రూపాయలు పంపారు.

"డిస్కవరీ ఆఫ్ ఇండియా"

వేలంలో వెయ్యి రూపాయలకు అమ్మకం

తిరుచునాపల్లి, నవంబర్ 16—జాతీయ రక్షణ నిధికి కానుకగా సమర్పించబడిన "డిస్కవరీ ఆఫ్ ఇండియా" పుస్తకాన్ని నిన్న ఇక్కడ వేలంవేయగా 1001 రూపాయలు వచ్చినవి.

ఒక విద్యార్థి సమర్పించిన ఈ పుస్తకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నిన్న వేలం వేశారు.

గూడూరు సమితి ప్రత్యేక సమావేశం

రక్షణ నిధికి సభ్యుల విరాళం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, నవంబర్ 16 – గూడూరు పంచాయతీ సమితి ప్రత్యేక సమావేశం ఇటీవల జరిగింది ఈ సమావేశాన్ని సమితి అధ్యక్షులు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి ఏర్పాటు చేశారు.

నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్, అసిస్టెంటు కలెక్టరు శ్రీ కె. యం. శాస్త్రి హాజరయ్యారు.

సమితి సభ్యులు తమ ప్రయాణ భత్యాలను యుద్ధ పరిస్థితి కొనసాగినంత కాలం రక్షణ నిధికి సమర్పించాలని నిర్ణయించారు. సమితి అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి అక్కడ కక్కడే మూడు బంగారు గుండీలను, తమ గౌరవ వేతనం నూరు రూపాయలు రక్షణ నిధికి ఇచ్చారు. వల్లిపేడు పంచాయతీ అధ్యక్షులు శ్రీ వై. వేణుగోపాలరెడ్డి, శ్రీ సుందరరావు తమ బంగారు ఉంగరాలను విరాళంగా యిచ్చారు.

సమితి సభ్యులు శ్రీ యం. రంగారెడ్డి వచ్చే ఫిబ్రవరి నెలనుంచి ప్రతి సంవత్సరం పుట్టిన రోజు విరాళంగా ఇవ్వగలమని ప్రకటించారు.

సమితిలో పనిచేయు ఉపాధ్యాయులు 103 రూపాయల 50 నయాపైసలు విరాళంగా ఇచ్చారు.

నెల్లూరు రు.26 లక్షల రక్షణ బాండ్ల కొనుగోలు

హైదరాబాద్, నవంబర్ 16—నెల్లూరు జిల్లా నిధుల నుంచి 26 లక్షల రూపాయల విలువ చేసే జాతీయ రక్షణ బాండ్లను కొనుగోలు చేశారని ఆయన సన్నిహిత వర్గాల ద్వారా తెలియవచ్చింది.

నెల్లూరు జిల్లా త్వరలోనే ఇంకా కొంత మొత్తాన్ని పెట్టుబడి పెట్టగలరని కూడా అంటున్నారు.

పోరంకి

గ్రామాభ్యుదయ సమితి సేకరించిన 516 రూపాయల 16 నయాపైసలు, సంఘం కార్యదర్శి శ్రీ తోటకూర రంగారావు రక్షణ నిధికి పంపారు.

హుజూర్ నగర్

హుజూర్ నగర్ బ్లాకు కమ్యూనిస్టు కమిటి సభ్యులు, పొనుగోడు గ్రామ పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ అనుమాల లింగయ్య జాతీయ రక్షణ నిధికి 116 రూపాయలు విరాళంగా సమర్పించారు.

పొన్నూరు

స్థానిక శ్రీ భావనారాయణస్వామి ఓరియంటల్ హైస్కూలు సిబ్బంది, ఉపాధ్యాయులు రక్షణ నిధికి 125 రూపాయల 20 నయాపైసలు విరాళం ఇచ్చారు.

"చైనీయుల గెంటివేత నేటి జాతీయ కర్తవ్యం"

భారత్ సేవక్ సమాజ్ సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీ శాస్త్రి ఉద్ఘాటన

న్యూఢిల్లీ; నవంబర్ 16—[illegible] భారతావని నుంచి చైనా దురాక్రమణదారులను తరిమివేయడం [illegible] కలలుగన్న సమాజాన్ని రూపొందించడం అనే ఈ [illegible] కర్తవ్యాలను విజయవంతంగా నెరవేర్చడం నేడు మన [illegible] ముందున్న సమస్య అని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మొన్న రాత్రి యిక్కడ వక్కాణించారు

ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన జాతీయ సంహీతావ దినోత్సవం పురస్కారంగా జరిగిన సమావేశంలో శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ, ప్రధాని నెహ్రూ ఈ రెండూ జాతీయ ఆశయాలను నెరవేర్చడానికి కృతనిశ్చయులై వున్నారని, ఆయనకు అండదండగా భారతజాతి నిలిచివుందని చెప్పారు.

చైనా దురాక్రమణ ఒక విధంగా మేలు చేకూర్చిందని గత 15 సంవత్సరాలలో మనం సాధించలేనిది కొద్దికాలంలో సాధింతగలమని చెప్పవచ్చుననికూడా శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

విద్రోహమై వున్న దేశ ప్రజలను చైనా దురాక్రమణ మేల్కొలిపిందని, ఇది చాల ప్రాధాన్యంగల విషయమని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రసంగిస్తూ, జాతీయ ఆత్యయిక పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రతి వ్యక్తి త్యాగం చేయడానికి నిర్ణయించుకొనాలని అన్నారు.

ప్రజలను త్యాగాలు చేయమని ప్రబోధించడం కాదని, ప్రజల త్యాగాలను ఫలవంతమైన మార్గాలకు మళ్ళించడం నేటి కర్తవ్యమని శ్రీ నందా అన్నారు. అధికోత్పత్తి, పొదుపరితనం, దేశం బలోపేతం కావడానికి తోడ్పడతాయని, ప్రతి క్షణ క్షణం మనం బలపడుతున్నామని, భారతదేశం ఆశించిన ఫలితాలు చేకూరుతాయని కూడా ఆయన అన్నారు.

భారత సేవక్ సమాజ్‌కు చెందిన వాలంటీరు సరిహద్దు ప్రాంతాలలో ప్రజలను సమీకరించడానికి పంపాలని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యిచ్చిన సలహాను శ్రీ నందా ప్రస్తావించి, సమాజ్ అధ్యక్షునిగా తాము ఈ సూచనకు సుముఖులమని చెప్పారు.

శ్రీలాల్ బహదూర్ తమ ప్రసంగం కొనసాగిస్తూ, యుద్ధరంగంలో తాము ఎదుర్కొనవలసిన శత్రువును తక్కువ అంచనా వేయరాదని, ఆ శత్రువు అతిదాల కోరని అమానుష ప్రవృత్తిగలవాడని, శక్తివంతుడని, నీతి నీజాయితీ లేనివాడని చెప్పారు.

రష్యా - చైనాల సిద్ధాంతాలు చాల భిన్నమైనవని మనకు, చైనాకు వున్న వ్యత్యాసం చెప్పనక్కరలేదని, రష్యా సహజీవన సిద్ధాంతంలో విశ్వాసం గలదని, కాగా చైనా ఆసియాను సైనిక బలప్రయోగం ద్వారా తన సిద్ధాంతాల పైపుకు త్రిప్పుకోవాలనే దురాశా పూరితమైన దేశమని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఇకముందు శత్రువు అంగుళం మేర కూడా చొచ్చుకు రాలేదని ఘన సైనిక అధికారులు తమకు చెప్పారని మన జనరల్స్ ధైర్య సాహసాలతోను, కృత నిశ్చయంతోను తమకు ఈ విషయాలు నివేదించారని కూడా శ్రీ శాస్త్రి వివరించారు

శీతాకాలంలో చెదురు మదురు కాల్పులు మాత్రమే జరుగగలవని,తదనంతరం యుద్ధం పెద్ద ఎత్తున ప్రజ్వరిల్ల గలదని ప్రజలు దూరదృష్టితో పరిస్థితులను అవగాహన చేసుకోవాలని శ్రీ శాస్త్రి వివరించారు.

రక్షణ కృషికి ప్రజల సమీకరణ

పి. సి. సి. లో వివిధ జిల్లాలకు ప్రతినిధుల నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 15—రాష్ట్రంలో రక్షణ కార్యక్రమాల అమలుకై అన్ని జిల్లాలలోని ప్రజానీకాన్ని సమీకరించే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కొంత మంది కాంగ్రెస్ నాయకులను నియోగించింది.

శ్రీకాకుళం జిల్లా శ్రీ పి. వి. జి. రాజు పర్యవేక్షణలోను, విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలు శ్రీబ్రహ్మానందరెడ్డి పర్యవేక్షణలోలో వుంటాయి. అలాగే పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలకు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిని; కృష్ణా జిల్లాకు శ్రీ ఎం. ఆర్. అప్పారావు, శ్రీ వై. శివరామప్రసాద్; గుంటూరు జిల్లాకు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య; చిత్తూరుకు శ్రీ బలరామిరెడ్డి; అనంతపురానికి శ్రీ పి. తిమ్మారెడ్డి; కడపకు శ్రీ చెన్నారెడ్డి; కర్నూలుకు శ్రీ వాసుదేవనాయక్; మహబూబ్‌నగర్‌కు శ్రీమతి సదాలక్ష్మి; హైదరాబాద్ జిల్లాకు శ్రీ లక్ష్మీనరసయ్య, శ్రీ చెన్నారెడ్డి; హైదరాబాద్ నగరానికి శ్రీ గురుమూర్తి; మెదక్‌కు శ్రీ వి బి. రాజు; నిజామాబాద్‌కు శ్రీ లక్ష్మీనరసయ్య; ఆదిలాబాద్‌కు శ్రీ జె. వి నరసింగారావు; కరీంనగర్‌కు శ్రీ పి. వి. నరసింహారావు; వరంగల్‌కు శ్రీ రామచంద్రారెడ్డి; ఖమ్మంకు శ్రీ జె. వెంగళరావు; నల్గొండకు శ్రీ హయగ్రీవాచారి పర్యవేక్షకులుగా వుంటారు.

వారందరూ జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, తదితర ప్రముఖ కాంగ్రెస్ వాదుల సహకారాన్ని పొందాలని కోరడం జరిగింది.

ఎమెన్ విప్లవ ప్రభుత్వానికి ఐక్య అరబ్ రిపబ్లిక్, వద్దీలేకుండా పది లక్షల పౌనులు ఋణం యివ్వడానికి నిర్ణయించినట్టు సానా నుంచి మధ్య ప్రాచ్య వార్తాసంస్థ తెలియజేసింది.

రిపబ్లిక్ దినోత్సవాలు

నిరాడంబరంగా జరపడానికి సంకల్పం

బొంబాయి, నవంబర్ 16—వచ్చేజనవరి 26 వ తేదీన జరిగే రిపబ్లిక్ దినోత్సవాలు న్యూఢిల్లీలోను రాష్ట్రాల రాజధాని నగరాలలోను నిరాడంబరంగా సర్వహింత జరగాయని తెలుస్తున్నది.

న్యూఢిల్లీలో సంప్రదాయ సిద్ధమైన సాయుధ దళాల పెరేడ్‌ను కూడా జరపకూడదని అధికారులు భావిస్తున్నట్టు తెలియవచ్చింది.

ప్రస్తుత ఆత్యయిక పరిస్థితి దృష్ట్యా రిపబ్లిక్ దినోత్సవాలను నిరాడంబరంగా జరిపే విషయమై చేసిన సూచనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

సాయుధ దళాల పెరేడ్‌కు బదులు భారీ ఎత్తున్న పౌరుల ఊరేగింపును నిర్వహించాలన్న ఒక ప్రతిపాదనను ఢిల్లీ అధికారులు పరిశీలిస్తున్నారని తెలుస్తున్నది.

ఇండియా-చైనా సరిహద్దు సమస్య

సమితికి నివేదించడానికి ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల యత్నం

కొలంబో, నవంబర్ 16—ఐక్యరాజ్య సమితిలోని ఆఫ్రో-ఆసియన్ కూటానికి చెందిన కొంతమంది సభ్యులు సినో-ఇండియన్ సరిహద్దు వివాదం సమస్యను ఐపంత సంస్థకు నివేదించాలని ప్రతిపాదించినట్టు సింహళ ప్రభుత్వానికి తెలియ జేయబడినదని సిలన్ అబ్జర్వర్ పత్రిక నిన్న ప్రకటించింది.

సమితిలోని అరబ్ రిపబ్లిక్ శాశ్వత ప్రతినిధి ఈ ప్రతిపాదనను చేశారని భావిస్తున్నట్టు ఆ పత్రిక పేర్కొన్నది.

దౌత్యవర్గాల ద్వారా ఈ ప్రతిపాదన గురించి సింహళ ప్రభుత్వానికి తెలియజేయబడినదని, ప్రస్తుతం ప్రభుత్వం దానిని పరిశీలిస్తున్నదని అబ్జర్వర్ భావించింది.

సింహళంలోని ఇండియా, అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా దేశాల దౌత్య ప్రతినిధులు ఇటీవల ఇక్కడ సమావేశమై సమాలోచనలు జరిపారు.

కుష్ఠువుల డాక్టర్‌గారి రాక!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ గ్రంధే రఘురామ గుప్తగారు

ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు

వాల్తేరు, విశాఖపట్టణం, బరంపురం, తుని, వరంగల్, హైదరాబాదు, అనంతపురం, మద్రాసు పట్టణములకు రాక!!!

ప్రజలకు హెచ్చరిక

ఈ మర్య మా డాక్టరుగారి శిష్యుడనని, ఒక మహాదీయుడు నల్లగొండ జిల్లా లోను డాక్టరుగారి గురువుగారు, మా గురువుగారు ఒకరేయని, ఒక ముసలి మహమ్మదీయుడు కడప జిల్లాలోను; డాక్టరుగారు మా శిష్యుడని ఒక విశ్వ బ్రాహ్మణుడు గుడివాడలోను, వినుకొండలో, ఒక బ్రాహ్మణుడున్ను రోగులను మోసము చేసినట్లు మాటవారలు వచ్చినవి. ఇంగాంటి వంతకులను [illegible] రించుచున్నాము.

18—11—62 ఆదివారము "రాజా క్వార్టర్స్", అల్లిపురం జంక్షన్, వాల్తేరు R. S.

19—11—62 సోమవారము జి. వి పి నెట్టిగారి సత్రం, రైల్వేస్టేషన్ సమీపములో, బరంపురం (ఒరిస్సా)

21—11—62 బుధవారము శ్రీ సమయమంతుల సోమరాజుగారి సత్రం, తుని.

23—11—62 శుక్రవారము రూమ్ నెం. 5, యాస్రిబ్ లాడ్జింగ్, హనుమకొండ (వరంగల్).

25—11—62 ఆదివారము; 26—11—62 సోమవారము రూమ్ నెం. 17, శంకర్‌షేర్ హోటల్, ఆఫ్‌జల్‌గంజ్, గౌలిగూడ దమన్ దగ్గర, హైదరాబాదు

28—11—62 బుధవారం శాంతినివాస్ రిఫ్రెషింగ్ రూమ్స్ (మిదుల బిల్డింగ్స్), అనంతపురం.

30—11—62 శుక్రవారము; 1—12—62 శనివారము ఉడ్‌ల్యాండ్స్ హోటల్, 1/23, ఎడ్వర్డ్ ఇల్లియట్స్ రోడ్, మైలాపూరు, మద్రాసు-4. ఫోన్ నెం: 086461.

కుష్ఠు, బొల్లి, మేహమచ్చలు, మేహ పొడలు, మేహ గ్రంధులు, నపుంసకత్వము, పక్షవాయువు, బోదలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి., డయాబెటిస్ (చక్కెర వ్యాధి), సుఖవ్యాధులు, క్యాన్సర్, పరిణామశూలలు (కడుపునొప్పులు), సన్నపాటివారు లావగుటకు, సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు, ఇవ్వబడును. కేటలాగు లుకోరికపై ఉచితముగ పంపబడును.

సూచన :— డయాబెటిస్ (చక్కెరవ్యాధి) ఔషధము వెంట

సరిహద్దులో భారత సేనల విజృంభణ

వాలాంగ్ ప్రాంతంలోని గస్తీ కేంద్రం విముక్తికి చర్య ప్రారంభం

చైనా సైనికుల పురోగమనాన్ని అరికట్టడమేగాక వారిని వెనుకకు తరిమివేయడానికి

"దేశ రక్షణ కృషిలో ఆంధ్రులంతా పాల్గొనాలి"

చైనా దుశ్చర్యపై భారత కమ్యూనిస్టుపార్టీ తీర్మానాన్ని బలపరుస్తూ రాష్ట్రసమితివిజ్ఞప్తి

విజయవాడ, నవంబర్ 15—

చైనా దురాక్రమణను ఖండిస్తూ, భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి చేసిన తీర్మానాన్ని తాము హృదయపూర్వకంగా బలపరుస్తున్నామని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నేడిక్కడ ప్రకటించింది.

తీర్మానం పూర్తిపాఠం యిది

"చైనా దురాక్రమణను ఖండిస్తూ, భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం చేసినతీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి హృదయపూర్వకంగా బలపరుస్తున్నది భారతదేశ రక్షణకు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి కమ్యూనిస్టు సానుభూతి పరుడు ప్రజానీకం సర్వతోముఖంగా కృషిచేయాలని కోరుతున్నది

"సరిహద్దు రక్షణకై తమ అమూల్యమైన ప్రాణాలను అర్పణచేసిన భారత సైనికులకు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి శ్రద్ధాంజలి ఘటిస్తున్నది.

"ప్రస్తుత వివక్షర పరిస్థితుల్లో చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా మాతృదేశ రక్షణకై ఆంధ్ర ప్రజలలోని అన్నివర్గాలు ఏకం కావాలని విజ్ఞప్తి చేస్తున్నది దేశ రక్షణకై జాతీయైక్యత అవసరమని ప్రధాని నెహ్రూ చేసిన ఉద్బోధపూర్వక విజ్ఞప్తిని [illegible] దేశ [illegible] కమ్యూనిస్టు సమితి సహకారానికు సిద్ధంగా వుంటుంది అని ప్రకటించింది.

కృష్ణా జిల్లా రక్షణ నిధి సంఘం

— కలెక్టరుచే ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, నవంబర్ 16 — కృష్ణా జిల్లాలో జాతీయ రక్షణ నిధి సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ. కరీం జిల్లా స్థాయిలో ఒక అధికార సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంఘం అప్పుడప్పుడు సమావేశమై నిధి వసూళ్ళపై తర్చలు జరుపుతుంది.

ఈ సంఘంలో శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు, బందరు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సన్నాల వేణుగోపాలరావు, విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. ఖుద్దూస్, డాక్టరు కొమ్మరాజు అప్పిమాంబ, శ్రీయుతులు మహీధర్ భట్టి, ఎం. రామేశ్వరరావు పట్రి పులను, సుబ్బారావు ఎస్. వి. ఆర్. జి. నరసింహారావు, వి. ఆర్. జి. కె. ఎం ప్రసాద్ (ముక్త్యాలరాజా) ఎన్. టి. జ్ఞాన ప్రకాశం ఎం. హుమయూన్ సాహెబ్, ఎన్. బి. నారాయణ శాస్త్రి యార్లగడ్డ అంకినీడుప్రసాద్, అడ్డుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం, కె. రాజబాబయ్య (గుడివాడ మునిసిపల్ చైర్మన్), కె. వి. రామవరావు, కమోల అప్పారావు, కాకాని వెంకటరత్నం, ఎం. సీతారామారావు (ఉయ్యూరు), ఆకుల కాంతారాయుడు (నూజివీడు). గొట్టిపాటి రామచంద్రరావు, అనుమోలు శేషగిరిరావు పి. జగన్మోహనరావు (గుడివాడ), ఐ. వి వెంకటరావు (విస్సన్నపేట), వి. తిరుపతయ్య (నందిగామ), టి. లక్ష్మీనరసయ్య, ఎల్. వి. వి. చౌదరి (పెడనసగల్లు) వేముల శూర్మయ్య సభ్యులు.

పై సంఘానికి అధ్యక్షులుగా కలెక్టరు శ్రీ ఎస్. ఎ కరీం, ఉపాధ్యక్షులుగా జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మాగంటి అంకినీడు వ్యవరిస్తారు.

ఈనెల 10 వ తేదీవరకు కలెక్టరు ద్వారా జిల్లాలో వసూలైన మొత్తం 61 404 రూపాయలు, బంగారం రూపంలో 294.400 గ్రాములు అని తెలుస్తున్నది. ఇవిగాక లక్షలకు పైగా నేరుగా ప్రధానికి పంపారు రాష్ట్ర ముఖ్యమంత్రికి కూడా పంపారు.

ఈ సంఘంలోని సభ్యులు విరివిగా విరివ మాలు చేసి రాష్ట్రస్థాయిలో ఆదర్శ ప్రాయులు కాగలరని కలెక్టరు ఆశిస్తున్నారు

దివి తాలూకాలో రక్షణ సమితి ఏర్పాటు

అవనిగడ్డ, నవంబర్ 16— జటివల అవనిగడ్డ శ్రీ వెంకటేశ్వరి నిలయహాలులో దివితాలూకా కాంగ్రెసు, స్వతంత్ర పి. యస్. పార్టీపై 47 మంది సభ్యులతో దివి తాలూకా రక్షణ సమితి ఏర్పాటు చేశారు.

శ్రీ వై. అంకినీడు ప్రసాద్ అధ్యక్షులు; శ్రీ యుతులు నిరగం సూర్యతం దరావు, ఎం. వి. కృష్ణారావు, వేమూరి కృష్ణారావు, వి. బాబూరావు, యస్. సుబ్బారావు ఉపాధ్యక్షులు శ్రీ సనకా రాఘవయ్య ప్రధాన కార్యదర్శి, శ్రీ మండివ వెంకటేశ్వరరావు కోశాధికారి.

శ్రీ వి. మాజిక్యాలరావు, శ్రీ తలసిల గోపీనాథ్ బంగారు ఉంగరాలు విరాళం ఇచ్చారు శ్రీ తూమాటి కోటేశ్వరరావు సతీమణి శ్రీమతి సరోజినీ దేవి బంగారు గాజు, వారి కూమార్తె ఎమిలీ బంగారు ఉంగరం విరాళం ఇచ్చారు. శ్రీ సనకా రాఘవయ్య నూరు రూపాయలు విరాళం ఇచ్చారు. బంగారు, నగదు ప్రభుత్వానికి పంపారు.

చైనా ప్రతిఘటనకు ఆంధ్ర యువజనుల ముందంజ

విజయవాడ, నవంబర్ 16—కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా కాళ్ళపాలెం గ్రామానికి చెందిన ఈ క్రిందివారు సైన్యంలో చేరడానికి తమ సంసిద్ధతను ప్రకటించారు.

వీరు జటివల సమావేశమై చైనా దూరాక్రమణను ప్రతిఘటించడానికి సైన్యములోనికి యువకులను సమీకరించడానికి, విరాళాలు ప్రోగుచేయడానికి విశేషంగా కృషి చేస్తున్నారు.

శ్రీ యుతులు పేదేటి శేషగిరిరావు, పన్నాల రామయ్య, పేదేటి కృష్ణమూర్తి, మర్రివాడ వెంకన్న, ఓనిమిల్లి వెంకటేశ్వర్లు, సర్వారత్తయ్య మేడికొట్టి సుబ్బారావు, పుల్లేటికుర్తి లక్ష్మయ్య, జాన్ రామారావు, పురి వెంకటేశ్వర్లు, పేదేటి శ్రీహరి, మేడికొట్టి వెంకన్న, ఓడుపు అర్జునరావు, పేదేటి బ్రాహ్మణుడు

చైనా చర్యకు సమ్యానిస్టుల నిరసన సభ

బందరులో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందర, నవంబర్ 16 — ఒకేసిద్ధాంతం అళయం. లక్ష్యం కిమ్యూనిస్టు పార్టీకున్నా చైనా దురాక్రమణను భారత కిమ్యూనిస్టు పార్టీ సమర్థించడమని పరాయి ప్రభుత్వం భారత భూభాగాన్ని ఆక్రమించడాన్ని భారతీయుడు సహించి పూరుకొనరాని భారతి కిమ్యూనిస్టుపార్టీ చైనావారిని గతిమూడేళ్ళుగా దురాక్రమణ విషయమై హెచ్చరిస్తూనే వున్నదని ఈ దురాక్రమణను ఎదుర్కొనడానికి భారత కమ్యూనిస్టు పార్టీ ఏకగ్రీవంగా అందరికన్నా ముందుంటుందని జాతీయ రక్షణ నిధికి ఆర్థిక రూపాలలో సహకరించాలని బందరు పురమందిరంలో ఈనెల 7వ తేదీన జరిగిన సభలో ప్రసంగిస్తూ శ్రీ కొత్తగడ్డ రాజగోపాలరావు వివరించారు.

ఈ సభకు పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ మోదుమూడి శ్రీహరిరావు అధ్యక్షత వహించారు.

కృష్ణా జిల్లా కమ్యూనిస్టు కౌన్సిల్ కార్యదర్శి శ్రీ జె. యస్. ఆర్ ఆంజనేయశాస్త్రి ప్రసంగిస్తూ మాతృదేశ రక్షణకు జాతీయవాదత్వం ఏకత్వంతో ఐక్యకృషి చేయాలని, చైనా దూరాక్రమణను త్రిప్పికొట్టి జాతి గౌరవాన్ని కాపాడాలని, నెహ్రూ దేశంలోని అందరి క్షేమం చూస్తున్నారుగాని కొందరి క్షేమమే చూడకంలేదని, అందువల్ల అందరు సమైక్యంతో ఈ విపత్తును ఎదుర్కోవాలని అన్నారు. శ్రీ కుప్పా వెంకట్రామశాస్త్రి పార్టీ నిర్ణయాన్ని అభినందించారు.

ఈ సభ బందరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన జరిగింది. ఈ సభకు కమ్యూనిస్టులేగాక చాలమంది ఇతరపెద్దలు కూడా హాజరయ్యారు.

భారత్ సేవక్ సమాజ్

ఉయ్యూరు బ్లాక్ రక్షణ సమితి ఏర్పాటు

ఉయ్యూరు, నవంబర్ 16—ఉయ్యూరు బ్లాకు భారత్ సేవక్ సమాజ్ కార్యకర్తల సమావేశం శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షతను జరిగింది. సుమారు 250 మంది కార్యకర్తలు హాజరయ్యారు.

అదిలో సరిహద్దు పోరాటంలో మృతి చెందిన భారతవీరులకు జోహార్లర్పించారు తర్వాత చైనా దూరాక్రమణతర్యను నిరసిస్తూ ఇండియా ప్రభుత్వం తర్యలను బలపరుస్తూ కేంద్రప్రభుత్వం అదేశాలను అమలుజరపాలని తీర్మానించారు.

శ్రీయుతులు కాకాని, కలపాల సూర్యప్రకాశరావు తదితరులు చైనాదౌర్జన్యను నిరసిస్తూ మాట్లాడారు జాతీయ రక్షణనిధికి విరాళాలై విజ్ఞప్తి చేయబడింది. 25 మంది యువకులు రక్తదానం చేయడానికి తమ పేర్లిచ్చారు.

సభలో 3482 రూపాయలు, రెండు బంగారు వుంగరాలు వచ్చాయి.

ఈ దిగువ సభ్యులతో బ్లాక్ కమిటీని ఏర్పాటు చేశారు.

[illegible] లక్ష్మయ్య (అధ్యక్షుడు). పుట్టగుంట శివరామప్రసాదరావు (కార్యదర్శి) గుడిపాడ వెంకటేశ్వరరావు (ఉపాధ్యక్షుడు). ఎస్. టి రంగాచారి (సహాయ కార్యదర్శి). వి. రామారావు, పి. మలిభాస్కరరావు. కె వి. చలపతిరాజు యార్లగడ్డ వెంకట కృష్ణయ్య. కోనేరు రామయ్య. గోరంట్ల నరసింహారావు. పి. రామకృష్ణారావు. కోన కుటు బరావు. చిగురుపాటి కుటుంబరావు. గంటా రామచంద్రరావు. మెహమునల్లి (సభ్యులు).

నెల్లూరు జిల్లా ప్రజారక్షణ సమితి ఏర్పాటు

నెల్లూరు, నవంబర్ 16—ఈ క్రింది వారితో నెల్లూరు జిల్లా ప్రజారక్షణ సమితిని ఏర్పాటుచేశారు.

అనధికార సభ్యులు: శ్రీయుతులు పి వి. కృష్ణారెడ్డి (నెల్లూరు) పి. సిద్దయ్యానాయుడు (గూడూరు). ఎ. కృష్ణయ్య (వెంకటగిరి). వి. కోదండరామరెడ్డి (నెల్లూరు) ఆనం సంజీవరెడ్డి (నెల్లూరు). వి. వెంకురెడ్డి (సర్వేపల్లి). తిక్కవరపు రామిరెడ్డి (నెల్లూరు). ఎల్ వి కృష్ణారెడ్డి (నెల్లూరు) వి. రాఘవయ్య (నెల్లూరు). పైకా సుబ్బరామయ్య (నెలూరు) జి.సి కొండయ్య (నెల్లూరు) దొడ్ల లక్ష్మీనరసారెడ్డి (బుచ్చిరెడ్డిపాలెం). ఎం గోపాలకృష్ణారెడ్డి (బుచ్చిరెడ్డిపాలెం). ఎన్. చెంచురామానాయుడు. పులి వెంకటరెడ్డి. జి. శ్రీరాములు (జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్). రేబాల లక్ష్మీనరసారెడ్డి (నెల్లూరు). ఎన్ చంద్రశేఖరరెడ్డి (నెల్లూరు). పొన్నలూరు కోటిరెడ్డి కాటూరి నారాయణస్వామి, మహమ్మద్ బషీర్ అహ్మద్ (నెల్లూరు). శ్రీమతులు ఆర్ దమయంతీదేవి (నెల్లూరు) అల్లాడి అన్నపూర్ణ (నెల్లూరు).

అధికార సభ్యులు: జాయింట్ కలెక్టర్ పోలీసు సూపరింటెండెంట్. జిల్లా వైద్యాధికారి జిల్లా ప్రజా సంబంధాల అధికారి.

జిల్లా పరిషత్తు కార్యదర్శి ఈ సమితికి కార్యదర్శిగా వ్యవహరిస్తారు

జిల్లా కలెక్టర్ ఎక్స్ అఫీషియో చైర్మన్‌గాను, జిల్లా పరిషత్తు అధ్యక్షులు ఎక్స్ అఫీషియో వైస్ చైర్మన్‌గాను వుంటారు.

జాతీయ రక్షణ నిధి సేకరణ వస్తువుల ధరలను అదుపు చేయడం. దొంగ నిల్వలను నిరోధించడం. పారిశ్రామిక, వ్యవసాయోత్పత్తిని అభివృద్ధి పరచడం మొదలగునవి ఈ సమితి లక్ష్యాలు.

90 మంది సభ్యులతో రాష్ట్ర రక్షణ సంఘాన్ని మరియు రాష్ట్రంలో ఏర్పాటు చేశారు దీనికి ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారని మద్రాసు వార్త.

నెల్లూరు జిల్లా కాంగ్రెసు సంఘం సమావేశం

ఇతోధికంగా విరాళా లివ్వాలని విజ్ఞప్తి

నెల్లూరు, నవంబర్ 16 — నెల్లూరు జిల్లా కాంగ్రెసు సంఘం కమిటీల సమావేశమైనా దూరాక్రమణను గర్హించింది. సమావేశానికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, శాసన సభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ జారీ చేసిన అష్టసూత్ర కార్యక్రమాన్ని శ్రీ సంజీవరెడ్డి వివరించారు జాతీయ రక్షణకై ప్రజలలో ఉత్సాహం రేకెత్తించడానికి జిల్లా కాంగ్రెసు ఉపసంఘాన్ని నియమించవలసిన అవసరం గురించి శాసన సభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య వక్కాణించారు

సరిహద్దు రక్షణలో సైనికులు ప్రదర్శిస్తున్న అసమాన వైర్య సాహసాలను శ్లాఘిస్తూ తీర్మానించారు.

జాతీయ రక్షణలో ప్రజలు ప్రధాన మంత్రికి హృదయ పూర్వక సహకారం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. రక్షణనిధికి ధనకనక రూపాలలో విరాళాలు యివ్వాలని, కార్మికులు అధికోత్పత్తి సాధించాలని, యువకులు జాతీయ వాలంటీర్ దళాలలో చేరాలని విజ్ఞప్తి చేశారు.

ఆయుధ సామగ్రి పంపి సహకరిస్తున్న అమెరికా, బ్రిటన్, కెనడా దేశాలకు జిల్లా కాంగ్రెసు సంఘం కృతజ్ఞత నెల్లడించింది

తరువాత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షాన కో-ఆపరేటివ్ సెంటర్ బ్యాంకి ఆవరణలో జరిగి బహిరంగ సభలో చైనా దూరాక్రమణను నిరసిస్తూ తీర్మానించారు. శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ జి. సి. కొండయ్య, శ్రీకోరబత్తిన చిన్నయ్య ప్రసంగించారు.

అంతకు ముందు జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన నాలుగు వేలమంది విద్యార్థులతో బ్రహ్మాండమైన ఊరేగింపుజరిపారు.

దేశరక్షణకు మాజీ సైనికుల దీక్ష

వీ వాసరంలో సమావేశం

వీరవాసరం, నవంబర్ 16— పశ్చిమ గోదావరి జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్స్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ యూనియన్ మేనేజింగ్ కమిటీ సమావేశం వీరవాసరం ఇండస్ట్రియల్ స్కూలు ఆవరణలో యూనియన్ అధ్యక్షులు శ్రీ దేవియల్ స్మిత్ అధ్యక్షతను జరిగింది. 40 మంది మాజీ సైనికులు, సుమారు 200 మంది యువకులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

సమావేశంలో భారతదేశ సరిహద్దు రక్షణకు శరీర ధారుఢ్యంగల మాజీ సైనికులు తిరిగి సైన్యంలో చేరి, పూర్వానుభవాన్నిబట్టి తను పాత్రలను నిర్వహించడానికి, ఆనరోగ్యులు, వార్ధక్యులు, రక్షణ నిధికి విరివిగా విరాళాలు ఇవ్వడానికి నిర్ణయిస్తూ తీర్మానించారు. యూనియన్ తరపున ఉమరాతక్తిని రక్షణ నిధికి కొంతవిరాళం ప్రోగు చేయడానికి యూనియన్ కార్యాలయం ఏలూరు మార్చుచేయడానికి అధ్యక్షునకు అధికారమిస్తూ తీర్మానించారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీ దేనియల్ స్మిత్ 25 రూపాయలు, కోశాధ్యక్షులు, మాజీహవల్దార్ శ్రీ వి దేవియల్ 25 రూపాయలు, కార్యదర్శి శ్రీ యస్. గంగరాజు పదిరూపాయలు ఇండస్ట్రియల్ స్కూలు మేనేజరు శ్రీ హేమకుమార్ పది రూపాయలు, ఇండస్ట్రియల్ స్కూలు విద్యార్థులు ఆరురూపాయలు. విద్యార్థినులు 5 రూపాయలు, స్కూలు సిబ్బంది 5 రూపాయలు యివ్వడానికి వాగ్దానాలు చేశారు

కార్యదర్శి అభివందనాలతో సమావేశం ముగిసింది

ప్రజాస్వామ్యశక్తుల సమీకరణ

సోంపేట స్వతంత్రపార్టీ తీర్మానం

సోంపేట, నవంబరు 16— సోంపేట తాలూకా స్వతంత్రపార్టీ జటివల ఇర్కుడి శ్రీ బెదాల రామమూర్తి అధ్యక్షతన సమావేశమైనది రెండు వందల మంది కార్యకర్తలు హాజరయినవారు

చైనా దురాక్రమణను నిరసిస్తూ శాసనసభ్య స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతులచ్చన్న ప్రసంగించారు ఈ క్లిష్ట పరిస్థితిలో ప్రతి కార్యకర్త చేయవలసిన బాధ్యతలను ఆయన వివరించారు, అదనపు భూమి శిస్తు పన్నుకు కిసాన్ సమ్మేళనం, స్వతంత్ర పార్టీల సభ్యత్వం గురించికూడా శ్రీ లచ్చన్న ప్రసంగించారు.

సభా ప్రారంభంలో, మాతృదేశ రక్షణకై సరిహద్దులలో వీరోచిత పోరాటంలో అసువులు బాసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ స్థిరీకరిస్తూ మరొక తీర్మానం ఆమోదించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి విజయవాడలో శ్రీ లల్లూ గాంధీ అండ్ కంపెనీ ప్రొప్రయిటర్ 1001 రూపాయలు జాతీయ రక్షణనిధికి విరాళంగా ఇచ్చిన సందర్భంలో తీసిన ఫొటో

బందరులో నూలుమిల్లు

ఏర్పాటు ప్రతిపాదనకు కృష్ణా జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బందరు, నవంబరు 16—

చేనేత వస్త్రాల ఉత్పత్తిని అధికం చేయడానికి బందరులో నూలు మిల్లును స్థాపించాలనే ప్రతిపాదనను జిల్లా పరిషత్తు సాధారణ సర్వసభ్య సమావేశం ఆమోదించింది

బందరులోను, పరిసర ప్రాంతాలలోను వున్న మగ్గముల సంఖ్య 4326, సహకార సంఘాల సంఖ్య 19, అందులోని సభ్యుల సంఖ్య 2573 లెక్కకు రాకపోయినా, మగ్గములు, నేత పరిశ్రమలవల్ల ఉపాధి గడుపుకొనుచున్నవారు చాలమంది వున్నారు. ఈ దృష్ట్యా బందరులో నేతవస్త్రాల ఉత్పత్తిని పెంచడానికి బందరును నూలు మిల్లు కేంద్రంగా రూపొందించాలని గూడూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు ఈ అంశాన్ని ప్రతిపాదించారు.

జిల్లా పరిషత్తు కార్యాలయంలో జరిగిన సాధారణ సభ్య సమావేశంలో ఈ అంశాన్ని ఆమోదించారు. శ్రీ మాగంటి అంకినీడు అధ్యక్షత వహించారు.

ఈ ప్రాంతాలలో సాలె మగ్గములమీద పనిచేస్తున్నవారు అధిక సంఖ్యలో వుండుట చేత బందరులో నూలు తయారు చేసే యంత్రాన్ని స్థాపించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శ్రీ బూరగడ్డ నిరంజనరావు [illegible] యాన్ని వివరిస్తూ చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి, కుటీర పరిశ్రమల అభివృద్ధికి, సామాన్య ప్రజల సభ్య జీవనానికి, ఉపాధికి ఈ కేంద్రం ఉపకరిస్తుందని బందరులో నూలు ఉత్పత్తి యంత్రం ప్రవేశపెట్టడానికి అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కోడి రామమూర్తి జీవితచరిత్ర

శ్రీ ముళ్ళపూడి తిమ్మ జుగారి విజ్ఞప్తి

తణుకు, నవంబరు 16— శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజుగారిలా ప్రకటిస్తున్నారు:

"కలియుగ భీముడు, ప్రసిద్ధాంధ్ర మల్ల వీరుడు అయిన కీర్తిశేషుడు శ్రీ కోడి రామమూర్తిగారి జీవితచరిత్రను సాకల్యంగా ప్రచురించడానికి నేను సంకల్పించి కృషిచేస్తున్నాను. శ్రీ రామమూర్తి గారిని వ్యక్తిగతంగా ఎరిగినవారు గాని, తదితరులు గాని ఆయనను గురించి తమకు తెలిసిన విశేషాలను, సంఘటనలను, ఛాయా చిత్రాలను తమవద్ద లభ్యమైన వాటిని ఈ క్రింది చిరునామాకు పంపి నా కృషికి తోడ్పడవలసిందిగా మనవి: ముళ్ళపూడి తిమ్మరాజు, నరేంద్రనాథ్ సాహిత్యమండలి, తణుకు, పశ్చిమగోదావరి జిలా"

—

పరకాల, నవంబర్ 16—వరంగల్లుజిల్లా పరకాలలో చైనా దురాక్రమణకు నిరసనగా విద్యార్థులు పెద్ద ఊరేగింపు జరిపారు. సాయంత్రం జరిగిన బహిరంగసభలో అఖిలపక్ష సమితిని ఎన్నుకొన్నారు.

పూరేగింపు తర్వాత చౌన్-లై బొమ్మను తగులబెట్టారు సభలో అన్ని పక్షాలవారు పాల్గొన్నారు

రెండు నిమిషాలు మౌనం వహించారు,

చైనా దురాక్రమణదారులను తరిమివేయడానికి ప్రజాస్వామ్య శక్తులను సమీకరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ తీర్మానించారు

సరిహద్దులను సంరక్షించు కోవడంలో అమిత త్యాగాలు చేయవలసిన ఈ తరుణంలో, రాష్ట్ర ప్రభుత్వం అదనపు భూమి శిస్తు అమలు చేయడాన్ని నిలిపి వేయాలని మరొక తీర్మానంలో కోరారు.

అధిక వర్షాల వల్ల, చెరువులకు గండ్లు పడి 25 వేల ఎకరాల మాగాణి దెబ్బతిన్నందుకు పేదల ఇండ్లు కూలిపోయినందుకు ఆందోళన వెలబుచ్చి వరద బాధితులకు శిస్తు రెమిషన్ ఇచ్చి సహాయ కార్యక్రమాలు అందజేయ వలసిందని అధికారులను కోరుతూ తీర్మానించారు

తాలూకా కిసాన్ సమ్మేళనం పునర్వ్యవస్థీకరణ మరొక తీర్మానం ఆమోదించాడు.

భద్రాచలంప్రాంతంలో పంచాయతీ ఎన్నికలు

డిసెంబరు ఒకటవ తేదీన జరపడానికి ప్రభుత్వం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, నవంబర్ 16—భద్రాచలం, నూగూరు తాలూకాలలో డిసెంబరు ఒకటవ తేదీన పంచాయతీ ఎన్నికలు జరపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

మన్య ప్రాంతాలగు యీ రెండు తాలూకాలలో పంచాయతీ ఎన్నికలు జరపడం యిదే ప్రథమం.

గత సంవత్సరమే ఈ ఎన్నికలు జరపవలసినదిగా ఉత్తర్వులు రాగా - ఎన్నికలు 1951 సంవత్సరం జనాభా లెక్కలు [illegible] జరుపుడం సమంజసం కాదని, [illegible] గ్రూపు చేయడంలో అనేక లోపములు కలవని అన్ని వర్గాలవారు కోరినందున అప్పటికి వాటిని నిలుపుదల చేశారు

కొందరు చైనా దురాక్రమణ సందర్భంగా ఏర్పడిన అత్యయిక పరిస్థితి దృష్ట్యా ఎన్నికలు నిలుపుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. అయితే అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నందున వెంటనే ఎన్నికలు జరుపవలసినదిగా ఆదేశాలు యిచ్చినట్టు తెలుస్తున్నది.

గ్రామాలలో ఎన్నికల సంబంధం ప్రారంభమయింది. భద్రాచలం బ్లాకులో 21 పంచాయతీలు, కూనవరం బ్లాకులో 22 పంచాయతీలు, పెరవరమకంప్రపురంలో 17 పంచాయతీలు, వెంకటాపురం బ్లాకులో 21 పంచాయతీలు మొత్తం 81 పంచాయతీలు డిసెంబరు మాసాంతానికి ఏర్పడుతాయని పంచాయతీ అధికారులు చెప్పారు.

నామినేషనులు దాఖలు చేయడానికి ఆఖరు తేదీ 21. ఎన్నికలు జరుపు తేదీ డిసెంబరు 1. పంచాయతీ సమితి ఎన్నికలు వచ్చే జనవరిలో జరుగుతాయి.

భద్రాచలం మన్య ప్రాంతాలకు ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి పంచాయతీ చట్టం అమలులోకి వచ్చింది.

డిసెంబరులో పంచాయతీలు వచ్చినను 1962 ఎప్రిల్ ఒకటవ తేదీనుంచే అన్ని పన్నులు వసూలు చేయబడునని జిల్లా పంచాయతీ అధికారి వివరించినట్టు రూడిగా తెలుస్తున్నది.

కంపౌండర్ల పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, నవంబర్ 16— ఏకాశాఖ పట్టంలోని ఆంధ్ర మెడికల్ కాలేజి, గుంటూరులోని మెడికల్ కాలేజీలలో 1962 సెప్టెంబర్ నెలలో జరిగిన ప్రభుత్వ కంపౌండర్ల పరీక్షలలో ఈ క్రింది నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు.

1 నుంచి 4 6 నుంచి 15 18 19 20 21 24 26 నుంచి 40 42 44 45 46 48 49 50 51 52 53 57 నుంచి 70 72 నుంచి 75 77 నుంచి 80 80 ఎ 80-బి 80-సి 81 నుంచి 88 94 95 99 101 2 3 5 8 10 11 12 14 నుంచి 27 30 31 32 35 36 39 40 43 47 నుంచి 50 53 55 56 58 61 నుంచి 77 79 నుంచి 85 87 89 90 93 నుంచి 96 98 నుంచి 200 4 12 18 నుంచి 20 24 25 27 నుంచి 30 33 34 36 37 40 42 43 47 నుంచి 51 54 56 58 59 60 62 నుంచి 64 66 73 75 79 80

సార్వభౌమత్వం త్వరలో అణ్వాయుధ వినియోగాలు నిషేధించాలని బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్, జపాన్ ప్రధాని శ్రీ ఇకెడా 14 వ తేదీన ఒక సంయుక్త ప్రకటనలో కోరినట్టు లండన్ వార్త.

కంట్రోల్ ధరలకు నూలు సరఫరా

చేనేతవారికి అందేటట్టు చూడగలమని సంగళగిరి సభలో మంత్రి హామీ

మగ్గాల నిల్వ కేంద్రం భవనానికి డాక్టర్ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్యచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) మంగళగిరి, నవంబర్ 16 —

చేనేత పారిశ్రామికులకు కంట్రోల్ ధరలకు నూలు లభ్యమయ్యేటట్టు కృషి చేస్తానని లఘు పరిశ్రమల మంత్రి శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య నేడిక్కడ మాట్లాడుతూ హామీనిచ్చారు.

స్థానిక హాండ్‌లూమ్ నెటరో మగ్గాల నిల్వకేంద్రం భవనానికి శంకుస్థాపన చేసిన సందర్భంలో తనకు సమర్పించబడిన మెమొరాండానికి సమాధానం చెపుతూ మంత్రి ఈ విషయాన్ని వివరించారు.

సభకు శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షత వహించారు.

ఆంధ్రపీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ కె బసవరాజు మంత్రికి స్వాగతం చెప్పి సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ బసవరాజు మంత్రికి సమర్పించిన మెమొరాండంలో సహకార సంఘాలకు, పనివారికి, ఇతర పారిశ్రామికులకు నూలు కంట్రోల్ ధరలకు సరఫరా చేయించాలని విజ్ఞప్తి చేశారు.

మంగళగిరి చేనేత సాంకేతిక శిక్షణ కళాశాల నిర్మాణానికి భవనాలు, స్థలం, యితర పరికరాలు యివ్వగలమని, ఒక లక్ష రూపాయల రొక్కం కూడా యిస్తామని ఆయన పలికారు.

ఈ సాంకేతిక కళాశాల అవసరమని, దీని స్థాపనకు తప్పక ప్రభుత్వం కృషి చేయగలదని, నూలు ధరలు కంట్రోల్ రేట్‌లో అందేటట్టు తాను ప్రయత్నిస్తానని మంత్రి హామీనిచ్చారు.

శ్రీయుతులు మూదాని సోమప్ప, జోనప్ రెడ్డి, ఎన్. వి. ఎన్. నరసింహారావు తదితర ప్రముఖులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

రాజమండ్రి ప్రాంతంలో కలరా

38 మందికి వ్యాధి సోకినట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, నవంబరు 16—మొన్నటి రాత్రివరకు జిల్లా హెడ్‌క్వార్టర్స్ అనుపత్రిలో కలరా సోకిన 38 మందిని జేర్చారని, వారిలో తొమ్మిదిమంది స్థితిప్రమాదకరమని తెలుస్తున్నది. వీరు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు.

పురపాలక ఆరోగ్య శాఖ అధికారులు యింతవరకు 58 వేల మందికి కలరా నిరోధక ఇనాక్యులేషన్ యిచ్చారు. కలరా నిరోధక తర్యలను కొనసాగిస్తున్నారు.

నల్లగొండలో విద్యార్థుల ప్రదర్శన

నల్లగొండ, నవంబర్ 16— సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు, ప్రజలు చైనా దురాక్రమణ నిరసన ప్రదర్శన జరిపారు

కేంద్ర ప్రభుత్వం వారి స్కాలర్ షిప్ మీద ఉన్నతవిద్యకోసంస్విట్జర్లాండు వెళ్ళిన కృష్ణా జిల్లా పెడుతురుమిల్లి కాపురస్తులు శ్రీ విస్సంశెట్టి ఆంజనేయరాజుగారి కుమారుడు శ్రీ శ్రీరాములు. వీరు ఢిల్లీలోని సి. డబ్ల్యు. పి. సి. లో ఎక్స్ట్రా అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

ఆకాశవాణి

ఆదివారం, నవంబర్ 18

(శకం 1884 కార్తీక 27)

విజయవాడ

8 - 1 మీ. (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 ఆంగ్లమున వార్తలు 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-45 త్యాగరాజకృతి సామాన్యాయం-ఎన్. సి. వి. జగన్నాథాచార్యులు, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-30 పాలవెల్లి పిల్లల కార్యక్రమం. మ॥ 1-00 పాకాల మునిరత్నం: పయోలిన్, 1-30 లలిత సంగీతం, 1-50 తెలుగులో వార్తలు, 3-00 సుదిగాలి నాటిక నిర్వహణ: బందా కనకలింగేశ్వరరావు, సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం (జానపద సాహిత్యము) 7-30 శ్రోతలు కోరిన పాటలు, 8-00 సంగీత కచేరీ, 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 లలిత సంగీతం, 9-30 వార్తా విశేషాలు, 9-45 గానసుధ, 10-00 పాకాల మునిరత్నం: పయోలిన్, 10-30 ప్రత్యేక వార్తా ప్రసారం (ఆంగ్లం) ప్రసార సమాప్తి.

విజయవాడ - బి

వివిధ భారతి

(200 మీ॥ 1,500 కి॥ సైకిళ్లు)

ఉ॥ 7-00 నుంచి 9-00 గం.
మ॥ 11-00 నుంచి 12-00 గం.
సా॥ 2-00 నుంచి 3-00 గం.

పండగలకు, ఆదివారాలలో

ఉ॥ 7-00 నుంచి 9-00 గం.
మ॥ 10-15 నుంచి 12-00 గం.
సా॥ 2-00 నుంచి 3-30 గం.

హైదరాబాద్ - ఎ

405 . 4 మీ. (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-45 భక్తి రంజని (విజయవాడ నుంచి రిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుంచి రిలే), 7-45

చైనా దురాక్రమణ ప్రతిఘటనలో నెహ్రూకు ఆంధ్రప్రజ అండదండలు

—ఊరూర, వాడవాడ ప్రేమాదరాలతో జన్మ దినోత్సవం

విజయవాడ, నవంబర్ 16—

ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని అనేక ప్రాంతాలలో బాలల దినోత్సవం, జాతీయ రక్షణ దినోత్సవం జరుపబడినాయి

జీవిత భీకరసంక్షోభ విజయవాడ ప్రాంతంలో శ్రీ నెహ్రూ జన్మదినోత్సవాన్ని జరిపారు జాతీయ రక్షణ నిధికి విరివిగా విరాళాలివ్వాలని సభలో విజ్ఞప్తి చేశారు

వసంకొండేళ్ళ బాలుడు చిరంజీవి లాత్తి కృష్ణ చిత్రించిన శ్రీ నెహ్రూ చిత్రపటాన్ని వేలంవేయగా 31 రూపాయలు లభించాయి శ్రీ లోనగిరి శంకరయ్య దానిని పాడారు ఆయన భార్య శ్రీమతి సువర్ణమ్మ 8 85 గ్రాముల బంగారు గాజును సమర్పించింది

శ్రీ కె మాధవరావు 25 రూపాయలు, శ్రీమతి కొత్త ముత్యవేలు తాయారమ్మ పది గ్రాముల బరువుగల బంగారు గాజును అందజేశారు.

స్థానిక శ్రీ విద్యాకేతన్‌లో ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వి ఎల్ నరసింహం అధ్యక్షతన సభ జరిగింది శ్రీయుతు సి ఎన్. శర్మ, టి వి ఎస్ ఆర్. కె శాస్త్రి ప్రసంగించారు శ్రీయుతు నరసింహం, శాస్త్రి కుమారి కాంచనరి రక్తదానం చేయడానికి సంసిద్ధతను ప్రకటించారు శ్రీ వి వెంకట్రావు "చైనా దుర్యోధనం" ఏక పాత్రాభినయం చేశారు

వాసవ్య విద్యాలయంలో బాలల దినోత్సవ సందర్భంలో నాలుగేళ్ళ బాలలు సత్యనారాయణ, గ్రామ్, రాజగోపాల్, బేబీ సుల్తానాలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు తర్వాత జరిగిన సభకు నాలుగేళ్ళ బాలుడు చిరంజీవి వి సత్యనారాయణ అధ్యక్షత వహించాడు

ఈ సందర్భంలో బాలబాలికలంతా జాతీయ రక్షణకు దోహదంచేసే సంకల్పంతో పొదుపుగా వుంటామని వాగ్దానం చేశారు

నెల్లూరు

వి ఆర్ హయ్యర్ సెకండరి పాఠశాల విద్యార్థులు శ్రీ కె రామలింగారెడ్డి అధ్యక్షతన బాలల దినోత్సవాన్ని జరిపారు

శ్రీ ఎస్ నరసింహం ఒక ప్రబోధ గీతాన్ని రచించి, గానం చేశారు

శ్రీయుతులు కె ఎస్ సుందరరాజారావు, జి గోవిందయ్య సి ఎ రమణయ్య, విద్యార్థులు మాధవ రామశేఖర్, రవీంద్ర రెడ్డి, సుబ్బరాయలు రమణారావు ప్రసంగించారు సభలో దాదాపు వెయ్యిమంది పాల్గొన్నారు.

బందరు

కృష్ణా జిల్లా బాలానందసంఘం ఆధ్వర్యాన స్థానిక లేడీ యాంప్తిల్ గర్ల్స్ హైస్కూల్‌లో ప్రపంచ బాలల దినోత్సవం జరిగింది.

కానిసు మండలి ఉపాధ్యక్షులు శ్రీ జి ఎస్ రాజు సభకు అధ్యక్షత వహించారు శ్రీమతి జి ఎస్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు

కలెక్టర్ శ్రీ ఎస్ ఎ కరీం బాలానంద సంఘం కార్యకలాపాలను అభినందించారు శ్రీ షేక్ కరీం ఉహమతులు పంచారు శ్రీ కోళ్ళపర్తి నరసింహారావు వందనసమర్పణ జేశారు.

కృష్ణా జిల్లా బాలల సంక్షేమ సంఘంవారి ఆధ్వర్యాన వివిధ విద్యా సంస్థలలో సభలు జరిగాయి.

లయిన్స్ క్లబ్‌వారి ఆధ్వర్యాన శ్రీ వి ధర్మారావు అధ్యక్షతలో హరిజన బాల బాలికలకు శ్రీమతి షకీల్ కరీం దుస్తులు పంచారు.

నూరపాళెం సంఘం పాఠశాలల విద్యార్థులు నోబుల్ హైస్కూల్ ఆవరణలో బాలల వినోద ప్రదర్శన మిచ్చారు ప్రభుత్వం అనుసరణలో పిల్లలకు మిఠాయిలు, బొమ్మలు పంచిపెట్టబడ్డాయి సినిమా థియేటర్స్‌వారు ఉచితంగా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు

లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌లో బేబీ షో జరిగింది శ్రీమతి లక్ష్మీభోగేశ్వరరావు పిల్లలకు అటలపోటీలు నిర్వహించారు

సెంట్ మేరీస్ అది ఆంధ్ర మదన మోహన్ హైస్కూల్‌లో కూడా బాలల దినోత్సవం జరిగింది

మునూరు

శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంలో జాతీయ సమైక్యత దినోత్సవం జరుపబడింది ఉదయం ఊరేగింపు జరిగింది శ్రీ నాగుల వల్లి సీతారామయ్య అధ్యక్షతను జరిగిన సభలో శ్రీయుతులు కె లాస్కరరావు, ఎస్ సుబ్బారావు డి మాధవరావు, పోపూరి సూర్యనారాయణ గారలు ప్రసంగించారు శ్రీ పువ్వాల సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

కనగాల

శ్రీ జగన్నాథ ఎయిడెడ్ సీనియర్ బేసిక్ పాఠశాలలో శ్రీ టి. సత్యనారాయణ మూర్తి అధ్యక్షతను సభ జరిగింది శ్రీయుతులు జె కోటేశ్వరరావు, జి వెంకట రత్నం మాట్లాడారు 8 వ తరగతి విద్యార్థులు నిధికి మూడు రూపాయలు లిచ్చారు ఉపాధ్యాయులు ఒకరోజు వేతనం వంపడానికి తీర్మానించారు

* * *

జైపూర్‌లో

రాజస్థాన్‌లో మొన్న నెహ్రూ జన్మదినోత్సవంగా జరిగిన యువజన సభలలో దేశ స్వాతంత్ర్యం, సమగ్రత పరిరక్షణకు ఎటువంటి త్యాగాలనయినా చేయడానికి తమ దృఢ నిశ్చయాన్ని ప్రకటిస్తూ శపథాలు చేశారు.

జైపూర్‌లో విద్యార్థులు, ఎన్ సి సి కేడెట్లు పురవీధులగుండా ఊరేగారు అనంతరం ఏర్పాటయిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్‌సుఖాడియా ప్రసంగిస్తూ, మన భూభాగంలో ప్రతి అంగుళాన్ని దురాక్రమణదారులు ఖాళీచేసే వరకు దేశ ప్రజలు విశ్రమించబోరని అన్నారు.

మద్రాసులో

మొన్న ఇక్కడ వెయ్యి మంది పాఠశాలల బాలలు, దేశ సమగ్రత పరిరక్షణకు ఎటువంటి త్యాగాలనయినా చేయగలమని ఒక సభలో ప్రతిజ్ఞబూనారు

నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటయిన ఈ సభలో రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ వెంకటరామన్ "కానరియాకా" కథను బాలలకు వినిపించి, క్రమశిక్షణతో పెద్దల మాటలకు కట్టుబడి మసలుతున్న నోళ్ళపై నిలబడివున్న ఆ కథా నాయకుడైన బాలుని గుణగణాలను ప్రస్తావించి, ప్రతిబాలుడు ఆ విధంగా క్రమశిక్షణను అలవరచుకోవాలని అన్నాడు.

ఈ సభకు అధ్యక్షత వహించిన విద్యామంత్రి శ్రీ భక్తవత్సలం బాలల నుద్దేశించి మాట్లాడుతూ భావిలో దేశ రక్షణ, పరిపాలనా బాధ్యతలను తామే వహించడానికి తగు సామర్థ్యాలను అలవరచుకోవాలని ఉద్బోధించారు

తిరువేంద్రంలో

తిరువేంద్రం విద్యార్థులు మొన్న జాతీయ సమైక్య దినోత్సవంగా శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం జరుపుకున్నారు

కేరళ విద్యార్థుల జాతీయ రక్షణ సంఘం ఆధ్వర్యాన ఏర్పాటయిన ఒక సభలో పరిశ్రమల మంత్రి శ్రీ కె. ఎ. దామోదరమీనన్ మాట్లాడుతూ విద్యార్థులు ఎన్. సి. సి., హోంగార్డులు, రైఫిల్ దళాలలో చేరాలని ఉద్బోధించారు.

అంతకు ముందు విద్యార్థులు పట్టణవీధులగుండా పూరేగింపు జరిపారు,

కోయంబత్తూరులో

కోయంబత్తూరులో కూడా బాలలు ప్రధాని నెహ్రూ 74 వ జన్మదినోత్సవం జరిపారు.

చైనా దురాక్రమణతో వెల్లువగా పొంగిన భారత ప్రజా చైతన్యం

—దేశ రక్షణకు ఘనంగా విరాళాలు

విజయవాడ, నవంబర్ 16—

పవిత్ర మాతృభూమి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను సంరక్షించడానికి మొత్తం జాతి ఒకే త్రాటిపై నిలచి రక్షణ సన్నాహాలకు వివిధ రూపాలలో విరాళాలు సమర్పిస్తున్నారు.

కోలారు డిప్యూటీ కమిషనర్ 1,04.702 రూపాయలు రక్షణ నిధికి విరాళంగా మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పకు సమర్పించారు.

గుజరాత్‌లో అయిదు లక్షల సేకరణ

గుజరాత్ ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన సైనిక నిధికి ఇంతవరకు అయిదు లక్షల రూపాయలు విరాళంగా యిచ్చారు.

వది వేల గ్రామాల బంగారం కూడా విరాళంగా సమర్పించారు.

అమెరికా కార్మికుల విరాళం

భారత రక్షణ నిధికి అమెరికా కార్మికులు వెయ్యి డాలర్లు విరాళంగా యిచ్చారని, ఇంకా విరాళాలు సేకరిస్తున్నారని జాతీయ ఫ్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకుడు శ్రీ హెచ్ యన్. త్రిపేర్ నిన్న ఇక్కడొక ప్రకటనలో తెలియజేశారు. అమెరికాలో ఎర్పటి చి ఆయన ఇటీవలే తిరిగివచ్చారు.

పారిశ్రామిక పెట్టుబడి సంస్థచే రు. 25 లక్షల రక్షణబాండ్లు కొనుగోలు

పారిశ్రామిక పెట్టుబడి కార్పొరేషన్ 25 లక్షల రూపాయల విలువచేసే రక్షణ బాండ్లనుకొనుగోలు చేయాలని నిర్ణయించింది.

జాతీయ రక్షణ నిధికి కార్పొరేషన్ రెండు లక్షల 50 వేల రూపాయలు విరాళంగాకూడా ఇచ్చింది.

భాక్రాడామ్ కార్మికుల విరాళం

భాక్రాడామ్ సిబ్బంది, ఇతర కార్మికులు జాతీయ రక్షణ నిధికి ఒకరోజు జీతం మొత్తం 35 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు

పార్లమెంటులోని జనసంఘం సభ్యుల వితరణ

పార్లమెంటులోని జనసంఘం సభ్యులు రక్షణ నిధికి ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.

ఇంజనీర్ల సంస్థచే లక్ష రూపాయల విరాళం

న్యూఢిల్లీలోని భారత్ ఇంజినీర్ల సంస్థ రక్షణ నిధికి లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వాలని నిర్ణయించింది

మద్రాసు రాష్ట్రంలో రు. 44 లక్షల సేకరణ

మద్రాసు రాష్ట్రంలో ఇంతవరకు రక్షణ నిధికిగాను 44,74,000 రూపాయలు విరాళంగా ముఖ్యమంత్రికి అందాయి

నేత్ర దానానికి యువకుని ముందంజ

లక్నో, నవంబరు 16— దీర్ఘ వ్యాధి పీడితుడై వున్న శ్రీ రాజ్ కుమార్ ఆర్య అనే యువకుడు మన సైనికుల వినియోగార్థం తన కళ్ళను విరాళంగా ఇవ్వగలనని తెలియజేశారు.

శ్రీ రాజ్ కుమార్ నైనీతాల్ జిల్లా దవాలీ గ్రామానికి చెందిన వారు. వీరు ఉత్తర ప్రదేశ్ ఆరోగ్య శాఖలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా వున్నారు.

శ్రీ రాజ్ కుమార్ ముఖ్యమంత్రికి, సమాచారశాఖ మంత్రికి ఒక లేఖ వ్రాస్తూ ఇలా తెలియజేశారు. "నేను మరణ సదృశమైన దీర్ఘ వ్యాధి గ్రస్తుడినైనప్పటికీ నా కళ్ళుమాత్రం ఆరోగ్యంగానే వున్నవి. అందువల్ల మిలిటరీ అనువత్రికి చెందిన వైద్యులు ఏ సమయంలోనైనా నా కళ్ళను తీసుకొనవచ్చు."

ఉత్తర ప్రదేశ్‌లో రు 41 లక్షల విరాళం

ఉత్తర ప్రదేశ్‌లో రక్షణ నిధికిగాను యింతవరకు 41 లక్షల రూపాయలకుపైగా విరాళాలు సేకరించారు.

కేరళ రాష్ట్రంలో రు 14 లక్షల సేకరణ

కేరళ ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన జాతీయ రక్షణ నిధికి 14 లక్షల రూపాయలు విరాళాలు అందాయి.

ఆల్వార్ మహారాజచే విమానం విరాళం

ఆల్వార్ మహారాజ ఇటీవల కొనుగోలు చేసిన రెండు ఇంజన్లగల "జెమిని" విమానాన్ని ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చారు.

లక్ష రూపాయల విలువగల రక్షణ బాండునుకూడా ఆయన తీసుకొన్నారు, రెండు మిషిన్ గన్స్, 14 రైఫిల్స్ అరు వేలకు పైగా తూటాలు విరాళంగా ఇచ్చారు.



కృష్ణా జిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బొప్పన కృష్ణాజీరావు మొన్న విజయవాడలో జరిగిన సభలో సి సి సి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, మంత్రి శ్రీ అప్పారావుగార్లకు స్వాగత పత్రం సమర్పిస్తున్నప్పటి చిత్రం

ప్రపంచ సమస్యలపై పాశ్చాత్య రాజ్యాలతో చర్చకు రష్యా సంసిద్ధత

—లండన్‌లో పరిశీలకుల ఊహాగానం

లండన్, నవంబర్ 16—

జిర్మనీతోసహా అపరిష్కృతంగా వున్న సమస్యలపై పాశ్చాత్య రాజ్యాలతో చర్చలు జరపడానికి రష్యా సిద్ధం కావచ్చునని నిన్న ఇక్కడ విశ్వసనీయమైన వర్గాలవారు తెలియజేశారు.

క్యూబా సంక్షోభం తర్వాత పరిణామాలను సోవియెట్ నాయకులు బహిరంగంగాను, ప్రయివేట్ గాను చేస్తున్న ప్రకటనలను సమీక్షించిన తర్వాత దౌత్య పరిశీలకులు పై విధంగా అభిప్రాయపడుతున్నారు.

ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య పరిష్కృతం కావలసిన సమస్యలలో ఈ కింది అంశాలు వున్నవని సోవియెట్ ప్రతినిధి పేర్కొన్నారు.

1. అణ్వస్త్ర పరీక్షలపై నిషేధం,
2. ఉత్తర అట్లాంటిక్ రక్షణ కూటం వార్సా కూటం రాజ్యాల మధ్య వివాదం.
3. జర్మనీ సమస్య.

ఈ సమస్యలపై తన పూర్వపు వైఖరి తేలికగా మార్చుకొనడానికి రష్యా సిద్ధంగా లేకపోయినప్పటికీ, ఈ అంశాలపై అనుకూలమైన ధోరణిలో సోవియెట్ అధికారులు చేసిన ప్రకటనలను ఇక్కడ శ్రద్ధాసక్తులతో పరిశీలిస్తున్నారు.

అంతర్జాతీయ పర్యవేక్షణకు క్యూబా అంగీకరించకపోవడం క్యూబా సమస్య పశ్చిమదేశాలకు సంతృప్తికరంగా పరిష్కారం కావడాన్ని నిరోధిస్తున్నదని ఈ వర్గాలు భావిస్తున్నవి.

ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య అపరిష్కృతంగావున్న సమస్యల పరిష్కారానికి క్యూబా ఉదంతాన్ని ఏ విధంగా వినియోగించుకోవాలన్న సమస్యపై అమెరికా, బ్రిటన్‌లు దౌత్యవర్గాల ద్వారా సంప్రతింపులు జరుపుతున్నవి

క్యూబా విధాన సోవియెట్ విధానంపై ఏ విధంగా ప్రతిబింబించినదీ ఇంకా స్పష్టంకాలేదు కాబట్టి పశ్చిమ రాజ్యాలు చొరవ తీసుకొనడం వివేకవంతమైన పనికాదని అధికారులు అభిప్రాయ పడుతున్నారు.

అణ్వస్త్ర పరీక్షలను సాధ్యమైనంత త్వరలో నిషేధించవలసిన అవసరాన్ని గురించి రష్యా పక్కాజీంపడం కొంత ప్రోత్సాహకరంగా వున్నదని భావిస్తున్నారు.

వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షల పరంపరను అమెరికా ఇటీవల ముగించగా, రష్యా తాను ఈ నెల 20 వ తేదీతో ముగించనున్నట్లు ప్రకటించింది

కెనెడీ-అడెనోవర్‌ల చర్చలపై ప్రకటన

అపరిష్కృతంగా వున్న అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి గల అవకాశాలను గురించి, శాంతి స్థాపనను గురించిన పరిశీలనలో తమ ప్రభుత్వాలు సన్నిహితంగా సహకరించు కొనడానికి ప్రెసిడెంట్ కెనెడీ, పశ్చిమ జర్మన్ ఛాన్సలర్ అడెనోవర్‌లు అంగీకరించినట్లు నిన్న వాషింగ్టన్‌లో ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ నాయకులిరువురిమధ్య చర్చలు జరిగిన తర్వాత ఈ ప్రకటన విడుదల చేశారు. వీరు క్యూబా పరిణామాలను గురించి, జర్మనీ, బెర్లిన్‌వంటి అంతర్జాతీయ సమస్యలను గురించి, ప్రాక్పశ్చిమ రాజ్యాల సంబంధాలను గురించి చర్చించారని ఆ ప్రకటనలో వివరించారు.

న్యూయార్క్, నవంబర్ 16 — వరి కటాంగా విమానాలు ఒక రోడ్డు కూడలి, వంతెనలతో సహా అనేక ప్రాంతాలపై బాంబులు వేసినవని కాంగోలోని సమితి ప్రధాన కార్యాలయం తెలియజేసింది.

ఆ వార్తలు విశ్వసనీయమైనవని కూడా కాంగోలోని సమితి ప్రధాన కార్యాలయం వెల్లడించింది.

చైనా దురాక్రమణపై భారత కమ్యూనిస్టు పార్టీ తీర్మానం

పెకింగ్ పత్రికల ప్రచురణ

పెకింగ్, నవంబర్ 16-భారత-చైనా సరిహద్దు వివాదంలో భారత ప్రభుత్వ విధానాన్ని [illegible] చైనాను వ్యతిరేకిస్తూ, భారత కమ్యూనిస్టుపార్టీ చేసిన తీర్మానంపై [illegible] తర్వాత చైనా పత్రికలు "[illegible]" వార్తాసంస్థ విడుదల చేసిన భారత కమ్యూనిస్టుపార్టీ తీర్మానంలోని [illegible] భాగాలను చైనా పత్రికలు నిన్న ప్రచురించాయి. ఈ పత్రికలు ప్రచురించిన తీర్మాన పాఠంలో "చైనా దుర్యోధనం" "చైనా ప్రభుత్వం తప్పుడు వైఖరి" అన్న భాగాలుకూడా వున్నవి

భారత కమ్యూనిస్టుపార్టీలో చైనా అనుకూలురైన కమ్యూనిస్టుల అరెస్టువార్తలను కూడా చైనా పత్రికలు ప్రచురించినవి.

అయితే వీటిపై పత్రికలు ఎట్టి వ్యాఖ్య చేయలేదు.

రెండు రోజుల తర్వాత సరిహద్దు పరిస్థితివిగురించి నిన్న మొదటి పేజీలో "చైనా స్థావరాలపై భారతసేనల కాల్పులు" అన్న శీర్షికలక్రింద ఈ పత్రికలు కొన్ని వార్తలను ప్రచురించాయి. భారత విమానాలు తమ భూభాగంలోకి చొచ్చుకొని వచ్చినవని కూడా ఆ పత్రికలు పేర్కొన్నవి

అయితే అసలు సంఘర్షణలు ఎక్కడ జరిగింది అందులో వివరించలేదు.

యుద్ధాన్ని విరమించి సంప్రతింపులు ప్రారంభించాలన్న చైనా ప్రతిపాదనలను అనేకదేశాలు బలపరచినట్లు కూడా ఈ పత్రికలలో వార్తలు కానవస్తున్నవి.

క్యూబానుంచి రష్యన్ బాంబర్ల ఉపసంహరణ

కృశ్చెవ్ షరతులకు అమెరికా నిరాకృతి

వాషింగ్టన్, నవంబర్ 16—కొన్ని షరతులపై క్యూబా నుంచి రష్యన్ జెట్ బాంబర్లు ఉపసంహరించుకొనగలమని రష్యా ప్రధాని కృశ్చెవ్ తెలియజేశారని. కాని ఇంతవరకు ఈ షరతులకు అమెరికా అంగీకరించలేదని మొన్న రాత్రి ఇక్కడ అధికార వర్గాలు తెలియచేసినవి.

పాక్ విమానాలచే భారత గగన పరిధి అతిక్రమణ

న్యూఢిల్లీ, నవంబర్ 16—గత జూలై 1 వ తేదీనుంచి అక్టోబర్ 21 వ తేదీ వరకు పాకిస్తాన్ విమానాలు పదకొండుసార్లు భారత గగనపరిధిని అతిక్రమించినవని లోకసభలో వెల్లడైనది.

శ్రీ ప్రకాశవీర్‌శాస్త్రి ప్రశ్నకు సమాధానంగా రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. తవాన్ చేసిన ప్రకటనలో ఈ సమాచారాన్ని అందజేశారు.

కామన్ మార్కెటులో బ్రిటన్ చేరితే ....

ఇండియా ఎగుమతులు పెరిగే అవకాశం కలదని బ్రిటిష్ హైకమిషనర్ ప్రకటన

అహమ్మదాబాద్, నవంబర్ 16—

బ్రిటన్ విధించిన షరతులకు కామన్ మార్కెట్ దేశాలు అంగీకరిస్తే, అది ఆ మార్కెటులో చేరడంవల్ల ఇండియాకు ఎలాంటి నష్టం కలగకపోగా, దాని ఎగుమతులు పెరిగే అవకాశం కలదని బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్‌గోర్‌బూత్ ఇక్కడ అన్నారు

ఇక్కడి పారిశ్రామిక వేత్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ కామన్ మార్కెటులో చేరికకు బ్రిటన్ నిర్ణయించడానికి గల కారణాలను ఆయన వివరించారు.

ఇందులో, పాకిస్తాన్ సింహళాల పరిస్థితి గురించి ఆయన మాట్లాడుతూ, ఈ దేశాలకు, మార్కెటుకు మధ్య జరుగవలసిన వాణిజ్యం విషయంలో ఒక సమగ్రమైన ఒప్పందం కుదరాలని మార్కెటు దేశాలు అంగీకరించినవని, కామన్ మార్కెటులో బ్రిటన్ చేరిక మూడు నెలలలోగా ఈ ఒప్పందం జరుగుకుందని ఆయన తెలియజేశారు.

ఇండియాతో అలాంటి ఒప్పందం కుదిరే వరకు దాని సరకులను సుంకంలేకుండా బ్రిటిష్ మార్కెట్టులోనికి రానివ్వవచ్చునా? అనే సమస్య ఇప్పుడు చర్చ నీయాంశంగా వున్నదని అన్నారు.

కామన్ మార్కెటు రాజ్యాల నిర్ణయం

ఇంతవరకు కామన్ మార్కెటులో చేరడానికి వైముఖ్యం ప్రదర్శిస్తున్న ఆఫ్రికాలోని కామన్‌వెల్త్ రాజ్యాలు ఎప్పటికైనా మార్కెటులో చేరడానికి కవాటాలు తెరచి వుంచాలని బ్రసెల్స్‌లో జరుగుతున్న సమావేశంలో బ్రిటిష్ మంత్రి హీత్, మిగిలిన ఆరు రాజ్యాల ప్రతినిధులు ఏకాభిప్రాయానికి వచ్చారు.

గర్భ నిరోధక పరికరాలు

ప్రభుత్వరంగంలో ఉత్పత్తిచేసే ప్రతిపాదన పరిశీలనలో కలదట

న్యూఢిల్లీ, నవంబర్ 16— ప్రభుత్వరంగంలో గర్భనిరోధక పరికరాలు ఉత్పత్తి చేసే ప్రతిపాదన పరిశీలనలో కలదని ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ నిన్న లోకసభలో శ్రీ వాసుదేవన్ నాయర్ అడిగిన ఒక ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానమిచ్చారు.

వైద్యశాస్త్ర పరిశోధనా సంస్థ

ప్రధాని నెహ్రూచే శంకుస్థాపన

న్యూఢిల్లీ, నవంబర్ 16—ప్రధాని నెహ్రూ నేడిక్కడ రెండు కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించనున్న వైద్యశాస్త్ర పరిశోధన సంస్థ భవనాలకు శంకుస్థాపన చేశారు.

వివిధ రకాల వైద్య విజ్ఞానాలను సమన్వయం చేయడంవల్ల మానవాళికి ఉపయుక్తమైన విషయాలు వెలువడగలవని, అది ఈ సంస్థ ద్వారా సాధ్యపడగలదని తాను ఆశిస్తున్నానని ప్రధాని అన్నారు.

తర్గకాబాద్ చారిత్రక శిథిలాల ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న ఈ సంస్థలో పరిశోధనాలయాలు గ్రంథాలయాలు, వసతిగృహాలు వుంటాయి.

వస్తువుల దొంగ రవాణా

కస్టమ్స్ బిల్లుపై సెలక్టు కమిటీ సూచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 16— బంగారం, వజ్రాలు, రిస్టువాచీలు తదితర వస్తువులను దొంగరవాణా చేసే వారిని కఠినంగా శిక్షించాలని కస్టమ్సు బిల్లుపై నియమింపబడిన సెలక్ట కమిటీ సూచించింది.

శ్రీ ఎస్ వి. కృష్ణమూర్తి రావు అధ్యక్షతన ఏర్పడిన ఈ కమిటీ తన నివేదికను నిన్న లోకసభకు సమర్పించింది.

దొంగ రవాణా వ్యాపారానికి సంబంధించిన బంగారం వజ్రాలు, రిస్టువాచీలు మార్కెట్ విలువ లక్ష రూపాయలకు [illegible] మన్నవారికి అయిదేళ్ళ జైలుశిక్ష విధించాలని, ఇటువంటి కేసుల విషయంలో పరిమితి అరు నెలలుగా వుండాలని కమిటీ సూచించింది.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada
Editor: Narla Venkateswara Rao.